జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 15 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 291 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## దౌర్జన్యాలు జరగడం దురదృష్టకరం

- ఇది ఆస్తి గొడవ కాదు, ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం
- మోహన్ బాబు యూనివర్సిటీ సమీపంలోని హోటల్‌పై జరిగిన దాడి గురించి స్పందించిన మంచు మనోజ్

2

## అమెరికా వీసా 'డ్రాప్ బాక్స్' రూల్స్ ఛేంజ్!

- భారతీయులపైనే ఎక్కువ ఎఫెక్ట్?!
- అమెరికా వీసా డ్రాప్ బాక్స్ నిబంధనల్లో మార్పులు!
- భారతీయులపైనే అధిక ప్రభావం!

2

## 500బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం టార్గెట్


- త్వరలో భారత్, అమెరికా మధ్య పెద్ద ఒప్పందాలు!
- భారత్-అమెరికా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చే విధంగా ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ
- ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేర్చడమే టార్గెట్ అని వెల్లడి

2



## ఆసియాలో కరెన్సీ కింగ్ అంబానీ

- టాప్ 20లో ఆరుగురు భారతీయులే!
- నివేదిక విడుదల చేసిన బ్లూమ్ బర్గ్
- వ్యాపార రంగంలో తనదైన ముద్రవేసిన ముకేశ్
- కేవలం ముకేశ్ అంబానీ మాత్రమే కాదు వారి కుటుంబ సభ్యులు కూడా ఆయా రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నవారే.



2



### మహాకుంభ్‌లో 50కోట్ల మందికిపైగా

## భక్తుల పుణ్యస్నానాలు

- ఆ దేశాల జనాభాల కంటే ఎక్కువ!
- మహాకుంభ మేళాలో 50 కోట్ల మంది పుణ్యస్నానాలు
- జనాభాపరంగా టాప్-10 దేశాల కంటే ఎక్కువ మంది భక్తుల తాకిడి
- ఫిబ్రవరి 14న ఒక్కరోజే త్రివేణీ సంగమానికి 92 లక్షల మంది

ప్రయాగ్‌రాజ్

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళాకు భక్తజనం భారీగా పోటెత్తుతున్నారు. జనవరి 13న మహాకుంభ మేళా మొదలైనప్పటి నుంచి శుక్రవారం సాయంత్రం వరకు త్రివేణీ సంగమంలో 50 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ విషయాన్ని - మిగతా2లో




## కొత్త సీఈసీగా జ్ఞానేశ్ కుమార్?

- ఈ నెల 18న పదవీ విరమణ చేయనున్న భారత ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్
- నూతన సీఈసీని ఎన్నుకునేందుకు ఫిబ్రవరి 17న ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ భేటీ
- నూతన సీఈసీగా జ్ఞానేశ్ కుమార్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం
- ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జ్ఞానేశ్ కుమార్

2

# పార్టీలో కష్టపడితేనే ఫలితం



- తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇస్తున్నాం"
- పార్టీ కోసం పోరాడిన అందరికి స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని సీఎం హామీ
- డబ్బుతోనే గెలిచేది ఉంటే కేసీఆర్‌కు వంద సీట్లు వచ్చి ఉండేవని వ్యాఖ్య
- 37 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించాం
- పార్టీ కోసం కష్టపడకుండా కేవలం నాయకుల చుట్టూ తిరిగితే మాత్రం పదవులు ఉండవు
- గల్లీ నుంచి పోరాడితేనే ఢిల్లీ వరకు ఎదిగే అవకాశం వస్తుంది

ప్రజా జ్యోతి, హైదరాబాద్

ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ఎక్కువగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ నేతల ప్రమాణస్వీకార కార్యక్రమానికి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ కోసం పోరాడిన అందరికి స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. 37 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించామని, పార్టీలో కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుందని, పార్టీ కోసం - మిగతా2లో

### తెలంగాణ ఆర్టీసీకి ప్రకటనల పేరుతో

## రూ.21 కోట్లకు పైగా టోకరా

- ప్రకటనల ప్రదర్శనకు టీజీఎస్‌ఆర్టీసీతో 'గో రూరల్ ఇండియా' సంస్థ ఒప్పందం
- డబ్బులు సొంత ఖాతాల్లోకి మళ్లించినట్లు గుర్తించిన ఈడీ
- రూ.6.47 కోట్ల స్థిరాస్తులను జప్తు చేసిన ఈడీ

2

### తెలంగాణ కాంగ్రెస్ నూతన ఇంఛార్జ్‌గా

## మీనాక్షి నటరాజన్



**ప్రజా జ్యోతి, ఢిల్లీ:** తొమ్మిది రాష్ట్రాలకు ఇంఛార్జ్‌లను ఏఐసీసీ ప్రకటించింది. దీపాదాస్ మున్షీ స్థానంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్‌ను నియమిస్తూ ఏఐసీసీ ఆదేశాలు జారీ చేసింది. 2009లో మధ్యప్రదేశ్ మాండసోర్ నుంచి ఎంపీగా మీనాక్షి నటరాజన్ పనిచేశారు. హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, జార?ండ్, మణిపూర్, బీహార్ రాష్ట్రాలకు కొత్త ఇంఛార్జ్‌లను ఏఐసీసీ నియమించింది. పంజాబ్, జమ్మూకశ్మీర్‌లకు కొత్త జనరల్ సెక్రటరీలను కూడా కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది.



## రెండేళ్లలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం

- విద్యాశాఖ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు స్థలాల సేకరణపై సీఎం ఆరా
- నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలి
- వారం రోజుల్లో పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలి

2

## సహకార సంఘాల కాలపరిమితి పెంపు!

- సహకార సంఘాల కాలపరిమితిపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- 904 సహకార సంఘాల కాలపరిమితి పెంపు
- తొమ్మిది డీసీసీబీ ఛైర్మన్ల పదవీ కాలం పొడిగిస్తూ ఉత్తర్వులు
- పాలకవర్గ పదవీ కాలానికి ఆరు నెలల ముందే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

2

# ధరణి పోర్టల్‌లో అక్రమ లావాదేవీలు

### ఫోరెన్సిక్ ఆడిట్‌కు రంగం సిద్ధం!

- ఫోరెన్సిక్ ఆడిట్‌కు కసరత్తు చేస్తున్న ప్రభుత్వం
- పరిగణనలోకి రెండు సంస్థలు - త్వరలో ఉత్తర్వులు
- తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన రెండు సంస్థలను తాజాగా పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం




ప్రజా జ్యోతి, హైదరాబాద్

ధరణి పోర్టల్ వేదికగా చోటుచేసుకున్న భూముల అక్రమ లావాదేవీలపై ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ అక్రమ లావాదేవీలు గుట్టురట్టు చేయాలంటే సాంకేతికతలో గట్టి పట్టున్న నిపుణులు అవసరం. దీంతో ఆడిటింగ్ నిర్వహించే సామర్థ్యం ఉన్న సంస్థలతో రెవెన్యూ శాఖ సంప్రదింపులు జరుపుతోంది. తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన రెండు సంస్థలను తాజాగా పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం. ఇదే తరుణలో అనుమానాస్పద లావాదేవీలు ఎక్కడ జరిగాయి ముందుగా ఏ జిల్లాలో ఆడిట్ ప్రారంభించాలనే అంశంలో ఓ నిర్ణయానికి వచ్చిన రెవెన్యూ శాఖ, సంబంధిత డేటాను రూపొందిస్తున్నట్లు తెలిసింది. - మిగతా2లో

## అదే ఆట నేనూ ఆడకుంటే ఔట్ అయ్యే పరిస్థితి ఉంది

- దేవేందర్ గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి
- పుస్తకావిష్కరణలో పాల్గొన్న దత్తాత్రేయ, మంత్రి పొన్నం ప్రభాకర్
- రాష్ట్రంలో ప్రస్తుతం గౌరవప్రదమైన రాజకీయాలు లేవని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు

ప్రజా జ్యోతి, హైదరాబాద్

ప్రస్తుతం చట్టసభల్లో రాజకీయ నేతలు వాడుతున్న భాష సరిగా లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. తనకు నచ్చకపోయినా అదే పద్ధతి అవలంభించాల్సిన పరిస్థితి ఉందన్నారు. అదే ఆట తానూ ఆడకుంటే ఔట్ అయ్యే పరిస్థితి ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాజీ హెూం మంత్రిగా పనిచేసిన తూళ్ల దేవేందర్ గౌడ్? రచించిన 'విజయ తెలంగాణ' అనే పుస్తకాన్ని - మిగతా2లో



# 500బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం టార్గెట్

కీలక రంగాల్లో భారత్-అమెరికా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చే విధంగా ఇరు దేశాధినేతల భేటీలో ముందడుగుపడింది. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఏడాదికి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని రెండు దేశాలు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయి. అమెరికా నుంచి ఇంధనం, సహజవాయువును భారత్ మరింతగా దిగుమతి చేసుకోనుంది.
సమీప భవిష్యత్తులో పెద్ద వాణిజ్య ఒప్పందాలను భారత్-అమెరికా కుదుర్చుకోనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఐదోతరానికి చెందిన అత్యాధునిక యుద్ధ విమానాలు F-35లను భారత్‌కు విక్రయించేందుకు అమెరికా అంగీకరించింది. వీటితో పాటు బిలియన్ డాలర్ల విలువైన రక్షణ ఉత్పత్తులను భారత్‌కు అమెరికా విక్రయించనుంది. కీలక ఆయుధాలను భారత్‌తో కలిసి ఉత్పత్తి చేయాలని అగ్రరాజ్యం భావిస్తోంది. అదనంగా ఆరు పీ-8ఐ సముద్ర గస్తీ విమానాలను కొనుగోలు చేయాలనే ప్రతిపాదన సహా భారత రక్షణ అవసరాలను తీర్చడానికి జావెలిన్ యాంటీ-ట్యాంక్ గైడెడ్ క్షిపణులు, 'స్ట్రైకర్' పదాతిదళ పోరాట వాహనాలను అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేయనుంది. రాబోయే దశాబ్దానికి రక్షణ సహకార ముసాయిదా తయారీకి ఇరుదేశాలు సిద్ధమయ్యాయి.

**తహవూర్ రాణాను భారత్‌కు అప్పగింత**

భారత్ ఎన్నాళ్ల నుంచో డిమాండ్ చేస్తున్న ముంబయిపై ఉగ్రదాడి సూత్రధారి తహవూర్ రాణాను అప్పగించేందుకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా రాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడానికి భారత్, అమెరికా మునుపెన్నడూ లేని విధంగా కలిసి పనిచేస్తాయని ప్రకటించారు. అయితే సుంకాల విషయంలో మాత్రం ట్రంప్ వెనక్కి తగ్గలేదు. భారత్ లేదా మరే దేశమైనా సరే తమపై తక్కువ పన్నులు విధిస్తే తాము కూడా అలానే టారిఫ్‌లు వేస్తామని, భారత్ తమపై ఎంత శాతం పన్ను విధిస్తే తాము అంతే ఛార్జి చేస్తామని స్పష్టం చేశారు. మోదీనే తనకంటే చాలా మెరుగ్గా బేరసారాలు ఆడగలరని, అందులో ఎలాంటి అనుమానం లేదని ట్రంప్ పేర్కొనడం గమనార్హం.
"ప్రపంచంలో అమెరికా ఉత్పత్తులపై అందరి కంటే భారత్ ఎక్కువగా సుంకాలు విధిస్తోంది. సుంకాల విషయంలో భారత్ చాలా కఠినంగా ఉంటుంది. నేను దాన్ని తప్పుబట్టను. వ్యాపారం చేయడంలో అదో భిన్నమైన మార్గం. భారత్‌లో అమ్మడం చాలా కష్టం ఎందుకంటే అక్కడ వాణిజ్య అడ్డంకులు, అధిక సుంకాలు ఉన్నాయి. అమెరికా ఇప్పుడు ప్రతీకార సుంకాలు విధించే దేశంగా ఉంది. భారత్ లేదా మరే దేశమైనా అమెరికా ఉత్పత్తులపై తక్కువ సుంకాలు విధిస్తే మేము కూడా తక్కువ టారిఫ్‌లు విధిస్తాం. భారత్ ఎంత సుంకం విధిస్తే మేము కూడా అంతే పన్ను విధిస్తాం. ఏ దేశమైనా మాపై ఎంత సుంకాలు విధిస్తుందో మేము కూడా అంతే టారిఫ్ వేస్తాం. అదే సరైన పద్ధతి అని నేను అనుకుంటున్నాను."
-డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

**అక్రమ వలసదారులకు అక్కడ నివసించే హక్కు లేదు! : మోదీ**

ట్రంప్‌తో చర్చలు తర్వాత మాట్లాడిన ప్రధాని మోదీ ప్రపంచంలో అత్యంత పురాతన ప్రజాస్వామ్యం, అతిపెద్ద ప్రజాస్వామ్యం మధ్య ప్రత్యేక బంధం ఉందన్నారు. ఇంధనం, కీలక సాంకేతికతలు, కనెక్టివిటీ వంటి విభిన్న రంగాల్లో సహకారం పెంపొందించు కోవాలని భారత్-అమెరికా నిర్ణయించినట్లు తెలిపారు. అక్రమ వలసదారుల అంశంపై మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. చట్టవిరుద్ధంగా అగ్రరాజ్యంలో నివసిస్తున్న భారతీయులను స్వదేశానికి తీసుకొస్తామని ప్రకటించారు. ఒక దేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించిన వారికి అక్కడ నివసించే హక్కు ఉండదని, ఈ విధానం ప్రపంచమంతటికీ వర్తిస్తుందని పేర్కొన్నారు.
"ఏ దేశంలోకి అయినా అక్రమంగా ఎవరైనా ప్రవేశిస్తే వారు అక్కడ నివశించడానికి ఎలాంటి హక్కు ఉండదు. ఇక భారత్, అమెరికా విషయానికి వస్తే మా అభిప్రాయం ఎప్పుడూ ఒక్కటే. భారత్‌కు చెందిన వ్యక్తి అమెరికాలో ఉంటున్నట్లు నిరూపణ అయితే వారికి వెనక్కి తీసుకోవడానికి మేము సిద్ధం. ఐతే ఈ విషయం అక్కడితో ఆగిపోదు. వీరంతా సామాన్య కుటుంబాలకు చెందినవారు. వారికి పెద్ద పెద్ద ఆశలు చూపించి తీసుకుని వెళ్తున్నారు. వారిలో చాలా మందిని ఒక దేశానికి ఎందుకు వెళ్తున్నారో తెలియకుండానే తీసుకువస్తున్నారు. వాస్తవానికి, ఇది మానవ అక్రమ రవాణా వ్యవస్థతో సంబంధం కలిగిన విషయం. మనం మానవ అక్రమ రవాణా వ్యవస్థపై మనం పోరాడాలి."
-ప్రధాని నరేంద్ర మోదీ

**మోదీ నా స్నేహితుడు : ట్రంప్**

ప్రతిష్టాత్మకమైన ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరోప్ ఎకనామిక్ కారిడార్‌పై మాట్లాడిన ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా చరిత్రలో గొప్ప వాణిజ్య మార్గాలలో ఒకదానిని నిర్మించడంలో సహాయం చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయని అన్నారు. అమెరికా అణు సాంకేతికతలను భారత మార్కెట్‌లోకి ఆహ్వానించడానికి భారత్ తన చట్టాల్లో సంస్కరణలు తెస్తోందని ట్రంప్ అన్నారు. చాలాకాలం నుంచి ప్రధాని మోదీ తనకు గొప్ప స్నేహితుడని తెలిపారు.

**'ఉక్రెయిన్‌యుద్ధానికి ముగింపు - ట్రంప్‌నకు నా మద్దతు ఉంటుంది'**

ట్రంప్ రెండో విడత పాలనలో మరింత వేగంగా ఇరుదేశాలు పని చేస్తాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రంప్‌నకు అమెరికా ప్రయోజనాలే ముఖ్యమని, ఆయనలానే తాను కూడా భారత ప్రయోజనాలకే మిగతా అన్నింటికంటే పెద్దపీట వేస్తానని మోదీ తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై కూడా ట్రంప్, మోదీ స్పందించారు. ఈ యుద్ధాన్ని ముగించడానికి పరిష్కారం కనుగొనే దిశగా ట్రంప్ చేస్తున్న ప్రయత్నానికి తన మద్దతు ఉంటుందని మోదీ ప్రకటించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం అంశంలో భారత్ తటస్థంగా ఉందని ప్రపంచదేశాలు కొంతమేర భావిస్తున్నాయని అయితే భారత్ తటస్థంగా లేదని శాంతి వైపే ఉందని మోదీ స్పష్టం చేశారు. పుతిన్‌తో సమావేశమైనప్పుడు ఇది యుద్ధాల శకం కాదని , యుద్ధ భూమిలో పరిష్కారాలు లభించవని చర్చలతోనే లభిస్తాయని తేల్చిచెప్పినట్లు తెలిపారు.

**బంగ్లాదేశ్ పరిస్థితికి మేం కారణం కాదు : ట్రంప్**

బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఘర్షణ వాతావరణంపై కూడా ట్రంప్, మోదీ చర్చించారు. వీటి వెనుక అమెరికా హస్తం లేదన్న ట్రంప్ బంగ్లాదేశ్‌లో పరిస్థితులపై మోదీ ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు. భారత్-చైనా మధ్య వాస్తవాధీన రేఖ వద్ద నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై మాట్లాడిన ట్రంప్ ఎంతో కాలంగా ఉన్న సరిహద్దు సమస్యల పరిష్కారానికి తాను మధ్యవర్తిత్వానికి సిద్ధమన్నారు.

## సహకార సంఘాల కాలపరిమితి పెంపు!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని సహకార సంఘాల కాలపరిమితిని పెంచుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 904 సహకార సంఘాల కాలపరిమితిని పెంచింది. తొమ్మిది డీసీసీబీ చైర్మన్ల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గ పదవీ కాలానికి ఆరు నెలల ముందే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుంది. రేపటికి గడువు ముగుస్తున్నప్పటికీ తెలంగాణ సహకార సంఘాల రిజిస్ట్రార్ నుండి ఎలాంటి ప్రకటన రాలేదు. ఈ క్రమంలో గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## ఆసియాలో కరెన్సీ కింగ్ అంబానీ

దేశీయ దిగ్గజ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. వ్యాపార రంగంలో తనదైన ముద్రవేసిన ముకేశ్, దేశంలోనే అత్యంత సంపన్నుల జాబితాలో అగ్రస్థానానికి చేరారు. కేవలం ముకేశ్ అంబానీ మాత్రమే కాదు వారి కుటుంబ సభ్యులు కూడా ఆయా రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నవారే. వారికి సంబంధించిన ఏ వార్త అయినా సరే అది క్షణాల్లో వైరల్ అవుతుంది. తాజాగా అంబానీ కుటుంబం ఓ రికార్డ్ సృష్టించింది. ఆసియాలోనే అత్యంత సంపన్న కుటుంబంగా నిలిచింది. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. 2002లో తన తండ్రి ధీరూభాయ్ అంబానీ మరణం తర్వాత, రిలయన్స్ ఇండస్ట్రీస్ ముఖేష్ అంబానీ ఆధీనంలోకి వచ్చింది. అప్పటి నుంచి, రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్‌ను గ్లోబల్ బిజినెస్ గ్రూప్‌గా మార్చారు. ఇప్పుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ - చమురు శుద్ధి, టెక్నాలజీ, రిటైల్, ఆర్థిక సేవలు, గ్రీన్ ఎనర్జీ సహా చాలా రంగాల్లో ఆధిపత్యం చెలాయిస్తోంది. తాజాగా ఆసియాలోనే అత్యంత సంపన్న కుటుంబంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ కుటుంబం నిలిచింది. ఆసియాలో అత్యంత సంపన్నులైన 20 కుటుంబాల జాబితాను బ్లూమ్‌బర్గ్ విడుదల చేసింది. ఇందులో 90.5 బిలియన్ డాలర్ల (రూ.7.86 లక్షల కోట్ల) సంపదతో ముకేశ్ అంబానీ కుటుంబం అగ్రస్థానంలో నిలిచినట్టు బ్లూమ్‌బర్గ్ ప్రకటించింది. 31 జనవరి 2025 వరకు ఉన్న డేటా ఆధారంగా ఈ ర్యాంకింగ్స్ రూపొందించినట్లు తెలుస్తోంది.

## కొత్త సీఈసీగా జ్ఞానేశ్ కుమార్?

**ఢిల్లీ:** భారత ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఫిబ్రవరి 18న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో కొత్త ఎన్నికల కమిషనర్ ఎవరనే దానిపై ఆసక్తి నెలకొంది. కాగా, నూతన సీఈసీని ఎన్నుకునేందుకు ఫిబ్రవరి 17న ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ భేటీ కానుంది. ఈ కమిటీలో ప్రధాని మోదీ, కేంద్ర న్యాయ మంత్రి అర్జున్ రామ్ మేఘల్, ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ సభ్యులు కొత్త సీఈసీని ఎంపిక చేయనున్నారు. నూతన సీఈసీగా జ్ఞానేశ్ కుమార్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జ్ఞానేశ్ కుమార్.. కేరళ కేడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. కాగా, మంగళవారం రిటైర్డ్ కానున్న రాజీవ్ కుమార్ సీఈసీగా మే 15, 2022న బాధ్యతలు స్వీకరించారు. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సహా అనేక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు రాజీవ్ కుమార్ ఆధ్వర్యం లోనే జరిగాయి. ఎన్నికల కమిషనర్.. బీజేపీకి అనుకూలంగా పని చేస్తున్నారంటూ రాజీవ్ కుమార్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు, వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం, కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే, ఈ ఎన్నికలు కొత్త సీఈసీ ఆధ్వర్యంలోనే జరగనున్నాయి.

## అమెరికా వీసా 'డ్రాప్ బాక్స్' రూల్స్ ఛేంజ్!

అమెరికా వీసా రెన్యువల్ చేయాలనుకునే వారికి షాక్! వీసాల పునరుద్ధరణ కోసం తీసుకొచ్చిన 'డ్రాప్‌బాక్స్' నిబంధనలను అగ్రరాజ్యం కఠినతరం చేసినట్లు సమాచారం. ఇకపై ఈ విధానం కింద గత 12 నెలల్లో గడువుతీరిన వీసాలను మాత్రమే ఇంటర్వ్యూ లేకుండా రెన్యువల్ చేసుకునే అవకాశం ఉంటుంది. అంతకుముందు 48 నెలల కాలానికి ఈ సదుపాయం అందుబాటులో ఉండేది. తాజా నిబంధనలను తక్షణమే అమల్లోకి తెచ్చినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఇప్పటికే వీసా అప్లికేషన్ కేంద్రాల్లో కొత్త రూల్స్‌ను అమలు చేస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. తాజా నిబంధనలతో హెచ్-1బీ సహా బీ1/బీ2 వంటి నాన్ ఇమిగ్రెంట్ వీసాదారుల దరఖాస్తులపై తీవ్ర ప్రభావం పడనుంది. వీరు వీసా రెన్యువల్ కోసం సుదీర్ఘకాలం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొనే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు ఉన్న నిబంధన ప్రకారం గత 48 నెలల్లో వీసా గడువు ముగిసినవారు రెన్యువల్ కోసం డ్రాప్‌బాక్స్ విధానంలో దరఖాస్తు చేసుకునేవారు. అలాంటివారికి ఎలాంటి ఇంటర్వ్యూ ఉండేది కాదు. ఇప్పుడీ నిబంధనను మారుస్తూ గత 12 నెలల్లో వీసా గడువు ముగిసినవారికి మాత్రమే డ్రాప్‌బాక్స్‌లో రెన్యువల్ చేసేందుకు అనుమతి ఇస్తున్నారు. అంటే వీసా గడువు తీరి సంవత్సరం దాటినవారు రెన్యువల్ కోసం మళ్లీ వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలకు హాజరవ్వాల్సిందే అన్నమాట!

## మహాకుంభ్‌లో 50కోట్ల మందికిపైగా భక్తుల పుణ్యస్నానాలు

-మొదటిపేజీ తరువాయి

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. "ఇది మానవ చరిత్రలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక తీర్థయాత్ర, సాంస్కృతిక-సామాజిక కార్యక్రమం. ఇప్పటికే 50 కోట్ల మందికిపైగా మహాకుంభ మేళాలో పుణ్యస్నానాలు చేశారు. భారత్, చైనాలు మినహా మిగతా దేశాల జనాభా కంటే ఈ సంఖ్యే ఎక్కువ. అమెరికా, రష్యా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాల జనాభా కూడా 50 కోట్ల కంటే తక్కువే" అని యూపీ సర్కారు తెలిపింది. ప్రయాగ్?రాజ్‌లోని గంగా, యమున, సరస్వతీ నదుల సంగమ స్థానంలో శుక్రవారం (ఫిబ్రవరి 14న) ఒక్కరోజే 92 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు చేశారని పేర్కొంది.

**జనాభాపరంగా టాప్-10 దేశాల కంటే!**

"జనాభాపరంగా ప్రపంచంలోని టాప్-10 దేశాల్లో భారత్ (141 కోట్లు), చైనా(140 కోట్లు), అమెరికా (34 కోట్లు), ఇండోనేషియా (28 కోట్లు), పాకిస్థాన్ (25 కోట్లు), నైజీరియా (24 కోట్లు), బ్రెజిల్ (22 కోట్లు), బంగ్లాదేశ్ (17 కోట్లు), రష్యా (14 కోట్లు), మెక్సికో (13 కోట్లు) ఉన్నాయి" అని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గుర్తుచేసింది. ఫిబ్రవరి 26 వరకు మహాకుంభ మేళా కొనసాగనుంది. అప్పటివరకు మరిన్ని కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. ఇందుకోసం యూపీ సర్కారు అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. జనవరి 29న త్రివేణీ సంగమంలో తొక్కిసలాట ఘటన జరగగా, పలువురు భక్తులు చనిపోయారు. అయినా పుణ్యస్నానాల కోసం తరలివచ్చే భక్తుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు.

**సతీసమేతంగా సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ పుణ్యస్నానాలు**

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, తన సతీమణి అమృతా ఫడణవీస్, కుమార్తె దివిజలతో కలిసి శుక్రవారం రోజు ప్రయాగ్?రాజ్‌లోని త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు చేశారు. మహాకుంభ మేళాలో భక్తుల కోసం అద్భుతమైన ఏర్పాట్లు చేశారని దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు.

## రెండేళ్లలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం

రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మాణం పూర్తి కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు, వీరనారి చాకలి ఐలమ్మ మహిళ విద్యాలయంపై విద్యాశాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల స్థల సేకరణ, నిర్మాణాలు ఇతర పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా పనులు చేసేలా ప్రణాళిక చేసుకోవాలని సీఎం ఆదేశించారు. స్థలాలు గుర్తించిన నియోజకవర్గాల్లో వేగంగా పనులు పూర్తి చేయాలని చెప్పారు. మిగతా చోట అనువైన స్థలాలను సేకరించాలని అన్నారు.
నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది : కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలని, వారం రోజుల్లో పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్లే గ్రౌండ్, అకడమిక్ బ్లాక్, ఇతర సౌకర్యాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస రాజు, సీఎస్ శాంతి కుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అదే ఆట నేనూ ఆడకుంటే ఔట్ అయ్యే పరిస్థితి ఉంది

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని జలవిహార్‌లో ఆవిష్కరించారు. తెలుగు, ఆంగ్ల భాషల్లో విజయ తెలంగాణ పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాలని, తెలంగాణ ఉద్యమంలో ఒక కుటుంబమే పాల్గొన్నట్లు చరిత్రను వక్రీకరించారని తెలిపారు. ఉద్యమంలో ఎన్నోవర్గాలు పాల్గొన్నాయని సీఎం తెలిపారు. "తెలంగాణలో ఇప్పుడు గౌరవప్రదమైన రాజకీయాలు లేవు. తెలంగాణ రాజకీయాల్లో పరిస్థితులు మారిపోయాయి. ప్రస్తుతం చట్టసభల్లో రాజకీయ నేతలు వాడుతున్న భాష సరిగా లేదు. ఇప్పుడు వాడుతున్న భాష నాకు కూడా నచ్చటం లేదు. నాకు నచ్చకపోయినా అదే పద్ధతి అవలంభించాల్సిన పరిస్థితి ఉంది. అందరిలా నేనూ ఆట ఆడకపోతే ఔట్ అయ్యే పరిస్థితి ఉంది" తెలంగాణ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాలి : రేవంత్? రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రస్తుతం గౌరవప్రదమైన రాజకీయాలు లేవని, రాజకీయాల్లో పరిస్థితులు మారిపోయాయన్నారు. తెలంగాణ ఉద్యమంపై చర్చ లోతుగా జరగాలని, తెలంగాణ ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమంలో మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారని సీఎం రేవంత్? గుర్తుచేశారు.
దేవేందర్? గౌడ్? వల్లే ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు : రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి దేవేందర్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని, గోదావరి జలాలను తెలంగాణలో పారించేందుకు ఉద్యమం చేపట్టారని సీఎం తెలిపారు. దేవేందర్‌గౌడ్ పాదయాత్ర వల్లే ఆనాడు ప్రభుత్వం ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టిందని చెప్పారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రజలంతా టీజీ అని బండ్లు, బోర్డులు, గుండెల మీద రాసుకున్నారని, ప్రజలు కోరుకున్న విధంగానే ఇప్పుడు టీఎస్‌ను టీజీగా మార్చినట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. నివురు గప్పిన నిప్పులా : ఉద్యమాన్ని ఉద్రూతలూగించిన జయజయహే తెలంగాణ, పదేళ్లు నివురుగప్పిన నిప్పులా ఉందన్న రేవంత్? రెడ్డి జయజయహే తెలంగాణను ఇప్పుడు రాష్ట్ర గీతంగా మార్చినట్లు పేర్కొన్నారు. ఆనాడు ఉద్యమాన్ని ప్రభావితం చేసిన వాళ్లలో కొందరు ఆర్థికంగా మెరుగైన స్థితిలో లేరని వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ ఎంపీ కొండా లక్ష్మణ్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు ప్రముఖులు హాజరయ్యారు.

## తెలంగాణ ఆర్టీసీకి ప్రకటనల పేరుతో రూ.21 కోట్లకు పైగా టోకరా

తెలంగాణ ఆర్టీసీకి ప్రకటనల పేరుతో 'గో రూరల్ ఇండియా' అనే సంస్థ కోట్లాది రూపాయల మేర టోకరా వేసినట్టు వెల్లడైంది. దీంతో రంగంలోకి దిగిన ఈడీ 'గో రూరల్ ఇండియా'కు చెందిన రూ.6.47 కోట్ల విలువైన స్థిరాస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. బస్సులపై ప్రకటనల ప్రదర్శనకు టీజీఎస్‌ఆర్టీసీతో 'గో రూరల్ ఇండియా' ఒప్పందం కుదుర్చుకుంది. కానీ ప్రకటనల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆర్టీసీకి ఇవ్వలేదని ఆరోపణలు ఎదుర్కొంటోంది. ప్రకటనల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆర్టీసీకి ఇవ్వకుండా వివిధ అనుబంధ కంపెనీల ద్వారా వ్యాపారం నిర్వహించినట్లు ఈడీ గుర్తించింది. ప్రకటనల పేరుతో ఎంతోమంది కస్టమర్ల నుండి వచ్చిన డబ్బులను సొంత ఖాతాల్లోకి మళ్లించినట్లుగా ఈడీ విచారణలో వెల్లడైంది. టీజీఎస్‌ఆర్టీసీకి ఇవ్వాల్సిన రూ.21.72 కోట్ల బకాయిలను చెల్లించకుండా తమ అనుబంద సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టినట్లు ఈడీ తేల్చింది.

## దౌర్జన్యాలు జరగడం దురదృష్టకరం

మోహన్ బాబు యూనివర్సిటీ విద్యార్థులకు, సమీపంలోని హోటల్ యజమానికి జరిగిన చిన్నపాటి ఘర్షణను తీవ్రంగా పరిగణించి విద్యాసంస్థల బౌన్సర్లు హోటల్ యజమాని, హోటల్‌పై దౌర్జన్యం చేయడం అమానుషమని సినీనటుడు మంచు మనోజ్ ఆరోపించారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రంగంపేట సమీపంలోని మోహన్? బాబు యూనివర్సిటీ(ఎంబీయూ) ముందు మీడియా విలేకర్లతో మాట్లాడారు. ఏదైనా సమస్య ఉంటే కూర్చుని మాట్లాడుకుంటే సరిపోతుందని, బౌన్సర్ల చేత కొట్టించడం, హోటల్?ను ధ్వంసం చేయడం దారుణమన్నారు. ఎంతో ప్రశాంతంగా ఉన్న విద్యాసంస్థల పరిసరాలలో దౌర్జన్యాలు చోటు చేసుకోవడం ఎంతో దురదృష్టకరమన్నారు. "నా దగ్గర అన్నీ ఆధారాలు ఉన్నాయి. ప్రస్తుతం నడుస్తున్న అంశం ఇది. నేను మళ్లీ చెప్తున్నాను ఇవి ఆస్తి గొడవలు కాదు, ఆత్మ గౌరవానికి సంబంధించిన అంశం. ఈ సమస్య ఇక్కడికి వచ్చే ప్రతి విద్యార్థిది. గతంలో హైదరాబాద్?లో జరిగిన వివాదం గురించి తెలంగాణ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులకు బౌన్సర్ల సమస్యను చెప్పగానే వారు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు"

## ధరణి పోర్టల్‌లో అక్రమ లావాదేవీలు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా పోర్టల్ వేదికగా రోజూ కొన్ని వేల ఈ-ఫైళ్లు అప్‌లోడ్, డౌన్‌లోడ్ అవుతుంటాయి. తహసీల్దారు, జాయింట్ సబ్ రిజిస్ట్రార్, కలెక్టర్ లేదా జిల్లా ధరణి సమన్వయకర్తలు ఆధ్వర్యంలో ఈ ఫైలింగ్ ద్వారా లావాదేవీలు జరుగుతుంటాయి సమాచారమంతా సెంట్రల్ సర్వర్‌లో నిక్షిప్తమవుతుంది. ధరణి పోర్టల్ 2020 నవంబరు 2వతేదీ నుంచి పనిచేస్తున్న నేపథ్యంలో లక్షల ఈ-ఫైళ్లు అందులో నమోదయ్యాయి. వాటిలో అక్రమ లావాదేవీలను కనుగొనడం పెద్ద సవాలే.
ఫోరెన్సిక్ ఆడిట్‌కు కసరత్తు : ఈ నేపథ్యంలో ఫోరెన్సిక్ ఆడిట్ ఏఏ నెలలు, తేదీల మధ్య నిర్వహించాలి. జిల్లా కేంద్రం స్థాయిలోనా, మండల కేంద్రం స్థాయిలోనా అనేదానిపై అధికారులు సమాలోచనలు జరుపుతున్నారు. కలెక్టర్లకు ప్రత్యేకంగా అనుమతులు ఇచ్చిన పెండింగ్ మ్యుటేషన్ల జారీ ప్రక్రియలోనూ ప్రభుత్వ భూములకు హక్కులు కల్పించారన్న ఆరోపణలు ఉన్న నేపథ్యంలో దీనిపైనా దృష్టి పెట్టారు. న్యాయ స్థానాలు తీర్పులు ఇవ్వకపోయినా కొన్ని నకిలీ తీర్పు కాపీలను రూపొందించి జతచేయడం ద్వారా విలువైన భూములను కొందరు దక్కించుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలో వాటి జాబితానూ రూపొందిస్తున్నారు.
అక్రమ లావాదేవీలు అధికంగా : సాధారణ ప్రక్రియకు భిన్నంగా జరిగిన లావాదేవీలను ముందుగా గుర్తిస్తే ఏ కంప్యూటర్ చిరునామాతో అది పూర్తయిందనేది బయటపడుతుందని నిపుణులు తెలుపుతున్నారు. ముందుగా భూముల విలువలు భారీగా పెరిగిన, గిరాకీ ఉన్న ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, నల్గొండ, మెదక్ జిల్లాల్లో అక్రమ లావాదేవీలు అధికంగా ఉన్నట్టు ప్రభుత్వం భావిస్తుంది. అందుకే తొలి దశలో ఆయా ప్రాంతాలపై దృష్టి పెట్టే సూచనలున్నాయి. ఆడిట్ జరిగే ప్రాంతాలు, జిల్లాల్లోని ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఆడిట్ నిపుణులకు సహకరించాలని ఆదేశాలు జారీ చేసే అవకాశాలున్నాయని రెవెన్యూ వర్గాల సమాచారం.

# తలపతి విజయ్‌కి భద్రత పెంచిన కేంద్ర ప్రభుత్వం!



తమిళ స్టార్ నటుడు, ఇటీవలె రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తలపతి విజయ్‌కి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక భద్రత కల్పిస్తూ ఆదేశలు జారీ చేసింది. విజయ్‌కి వై కేటగిరీ సెక్యురిటీని కేటాయించింది. ఈ వై కేటగిరీ సెక్యూరిటీలో మొత్తం 8 మంది ఉండనున్నారు. గతేడాది తమిళగ వెంట్రీ కళగం పేరుతో రాజకీయ పార్టీ పెట్టిన విజయ్.. ఇటీవలె జనంలోకి రావడం మొదలుపెట్టారు. దీంతో విజయ్‌కి భద్రత కల్పించింది కేంద్ర ప్రభుత్వం. తమిళనాడులో వై కేటగిరీ సెక్యూరిటీ కేవలం విజయ్‌కి మాత్రమే ఉండటం గమనార్హం. అయితే ఈ వై కేటగిరీ సెక్యూరిటీలో ఒకరిద్దరు ఎన్ఎస్‌జీ (నేషనల్ సెక్యూరిటీ గార్డ్) కమాండోస్ ఉంటారు. మిగతా వాళ్లు పోలీస్ అధికారులు ఉంటారు. ఈ సెక్యూరిటీ సాధారణంగా ప్రాణహాని ఉన్న ప్రముఖ వ్యక్తులకు కల్పిస్తారు.
ఎన్ని రకాల సెక్యూరిటీస్ ఉంటాయి..?
కేంద్రం కల్పించే ప్రత్యేక భద్రతలో మొత్తం నాలుగు రకాలు ఉంటాయి. అవి ఎక్స్, వై, జెడ్, జెడ్ ప్లస్ గా విభజిస్తారు. వ్యక్తుల హోదా, వారికి ఉండే థ్రెట్స్ ఆధారంగా ఈ నాలుగు రకాల సెక్యూరిటీలో ఒకదాన్ని కేటాయిస్తారు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చు పెడుతుంది. కాగా, ఈ నాలుగు కేటగిరీల్లో ఎక్స్ కేటగిరీ బేసిక్ లెవల్. ఇందులో ఇద్దరు సాయుధ సివిల్ పోలీసులు ఉంటారు. 8 గంటల డ్యూటీ రూల్‌తో మొత్తం ఆరుగురు షిఫ్ట్‌ల వారిగా సెక్యూరిటీ ఇస్తారు. ఇక వై గురించి ఆల్రెడీ పైన చెప్పుకున్నాం. వై తర్వాత జెడ్ కేటగిరీ వస్తుంది. ఇందులో మొత్తం 22 మంది ఉంటారు. వీరిలో 4 నుంచి 5 మంది ఎన్ఎస్‌జీ కంమాడోలు ఉంటారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత.





జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి ) :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జిల్లాలో 10వ తేదీ నుంచి చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణంలోని కలెక్టరేట్ చౌరస్తా రహదారి విభాగిని మధ్యలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలను నాటారు. విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షపై అవగాహన కలిగి ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కలెక్టర్ అన్నారు. సమాజంలో మెరుగైన పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం ఆవశ్యకతను విద్యార్థులు కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, పరిశుభ్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పట్టణాన్ని స్వచ్ఛ నిర్మల్ గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఈఓ పి. రామారావు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డిఈ హరి భువన్, అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్





**నార్నూరు ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి ) :** మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామిని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో మాట్లాడి ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు గజానంద్ నాయక్ ప్యాక్స్ ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావు లోకండే, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ దాది అలీ, డైరెక్టర్ కాంతారావు, మాజీ ఉప సర్పంచ్ చవాన్ మహేందర్, ప్రణీత సుర్ సింగ్, రాథోడ్ దత్తార, కరీంఖాన్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆడే విలాస్, విశ్వనాథ్ , కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు కార్తీక్ రాథోడ్, మాణిక్ రావు, గోవింద్, జాక్రుల్లా ఖాన్, అవినాష్ , మాజీ సర్పంచ్ దిగంబర్, తులసీదాస్, అన్న భావు సాఠె అధ్యక్షుడు కోర్రల మహేందర్ భక్తులు పాల్గొన్నారు.

## బీసీ కుల గణన ఎస్సీ వర్గీకరణపై గాంధీభవన్ లో జరిగే కార్యక్రమానికి తరలి వెళ్లిన మండల నాయకులు



**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** శుక్రవారం రోజున హైదరాబాద్ గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమానికి లక్ష్మణ చాంద మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్, నాయకులు గురాల లింగారెడ్డి, బిట్లింగు రజనీకాంత్, ముద్ర బోయిన వినేష్ , సమ్మెట రవి తదితరులు కార్యక్రమానికి తరలి వెళ్లారు.

## ఘనంగా వాసవి దేవాలయ సిల్వర్ జూబ్లీ వేడుకలు




**బెల్లంపల్లి, ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):** బెల్లంపల్లి పట్టణంలోని వాసవి దేవాలయ సిల్వర్ జూబి జూబ్లీ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలోని మూల విగ్రహాలకు అష్టోత్తర శతకలశ అభిషేకాలు నిర్వహించారు. రెండు లక్షల పత్రి దళాలతో అర్చన, లక్ష పుష్పాలతో అర్చన, 11,000 వేల తమలపాకులతో అర్చన, లక్షగరికతో అర్చన, 2 లక్షల తులసితో అర్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# రోడ్డుపై పడిన చెట్టును తొలగించిన.. పోలీసులు

- -అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో రోడ్డుకు అడ్డంగా విరిగిపడిన చెట్టు
- -రాకపోకలకు తీవ్ర అంతరాయం
- -వాహన ప్రయాణికుల సమాచారం
- -వెంటనే స్పందించిన బోథ్ పోలీసులు
- -చట్ల ఉమేష్ తన జెసిబిని పంపించడంతో కథ సుఖాంతం
- -బోథ్ ఎస్సై ప్రవీణ్ కుమార్ కు సిబ్బంది సేవలకు సెల్యూట్ కొట్టిన జనాలు
- -అర్ధరాత్రి సమయంలో పెట్రోలింగ్ సిబ్బంది సేవలు అమోఘం
- -బోథ్ పోలీసుల స్పందనకు వాహనదారుల సలాం
- -మీ సేవలు ఇలాగే కొనసాగాలి
- -బోథ్ ప్రాంత ప్రజలు





**బోథ్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రం నుండి నిర్మల్ వైపు వెళ్లే రహదారిపై పొచ్చెర గ్రామ సమీపంలో గురువారం అర్ధరాత్రి సమయంలో రోడ్డు పై అడ్డంగా చెట్టు విరిగిపడి వాహన ప్రయాణానికి తీవ్ర ఆటంకం ఏర్పడినట్లు బోథ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ వివరాలను తెలుపుతూ నిత్యం రద్దీగా ఉండి ఎన్ హెచ్ 44 రహదారిని అనుసంధానించే రహదారి. పోచ్చేర తేజాపూర్ గ్రామాల సమీపంలో నడిరోడ్డుపై ఒక పెద్ద వృక్షం విరిగిపడినట్లు తెలిపారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు 100 డయల్ కు కాల్ చేసి సమాచారం అందించినట్లు చెప్పారు. వెంటనే ఎస్సై పోలీస్ పెట్రోలింగ్ సిబ్బందికి ఈ విషయం తెలపడంతో చెట్టు విరిగిపడిన చోటుకు కానిస్టేబుల్ శ్రీనివాస్ తన సహచరులతో కలిసి సమాచారం అందుకొని మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించారు. దీంతో ఉమేష్ స్పందించి మానవతా దృక్పథంతో తన జెసిబి ని అక్కడికి పంపించి రాకపోకలు సజావుగా సాగేలా చెట్టును తొలగించారు. ఈ క్రమంలో వాహనదారులు చుట్టుపక్కల స్థానిక గ్రామాల ప్రజలు ఎస్సై ప్రవీణ్ కుమార్ ను సిబ్బంది సేవలను కొనియాడుతూ శభాష్ బోథ్ పోలీసుల అంటూ అభినందించారు. పలు సోషల్ మీడియా గ్రూపులలో యువత వారి సేవలకు సెల్యూట్ అంటూ మెచ్చుకోలు కామెంట్లు చేశారు. ముఖ్యంగా పెద్ద మనసు చేసుకొని ఒక్క మాటతో జెసిబి పంపించినందుకు చట్లఉమేష్ కు కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఎస్సై ప్రవీణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందలు తెలిపారు.

# మెప్మా లో....మెక్కుడేనా...? 6

**ఓ దిక్కు దుర్వినియోగం అనే వార్తలు...**

**మరో వైపు తప్పుడు బిల్లులు పెట్టుడే... !**

**ఒక్క జనవరి మాసం లోనే 3.5 లక్షలు ఖాళీ ..**



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 14,( ప్రజా జ్యోతి):** నిజానికి మేప్మా జిల్లా కార్యాల యంలో పనిచేసే సిబ్బంది చా లా గొప్పవారండి బాబు.. ఎన్ని వార్తలు వచ్చినా భయమే లేద న్నట్టు వ్యవహరిస్తున్నారు. భ యం లేని కోడి బజారున గు డ్డె ట్టి నట్టు ఉంది వ్యవహారం.. అ సలు ఉన్నతాధికారులకు ఏమి చెబుతారు..? ఇన్ని వార్తలు వ స్తున్నా బిల్లులు ఎందుకు మం జూరి ఇస్తున్నారు అనేది అర్థం కాని వ్యవహారం.. ఈ కార్యాల యం లో ఆర్థిక క్రమశిక్షణ ఉన్న ట్టుగా కనిపించడం లేదని పలు వురు గుస లాడు కుంటు న్నారు.. షెల్టర్ నిర్వహించను న్న నిధులు కాజేశారని వచ్చిన వార్తలు ఓ వైపు వైరల్ అవు తుంటే మరోవైపు బిల్లులు మా త్రం ఆగడం లేదు. జనవరి మా సంలోనే 3.5 లక్షలు బ్యాంక్ ఖాతా నుండి విత్ డ్రా అయిన ట్టు సమాచారం .. మరి ఇంత పెద్ద మొత్తంలో విత్ డ్రా అయి నా మిగతా సిబ్బందికి ఏ మా త్రం తెలియదు.. బిల్లుల విష యంలో ఇక్కడి సిబ్బంది జో క్యంచేసుకోరనే ఒక చర్చకూడా ఉందని సమాచారం .. రాజు లు సామంత రాజులు గా మా రి ఎవరి రాజ్యంలో వారిదే హ వా అన్న చందంగా కొనసాగు తుంది ఇక్కడి వ్యవహారం .. సి బ్బంది అందరూ మూకుమ్మడి గా ఒక్కటైన విషయం బయట కు రాకుండా చూస్తున్నారనే వి మర్శలు కూడా ఉన్నాయి. అం తర్గతంగా వారి మధ్య పొర ప చ్చాలు ఉన్న ఈ మధ్య కార్యా లయ వ్యవహారాలు బయటకి పోతున్నాయని చర్చికుంటు న్నారని సమాచారం .. ఏది ఏ మైనా ఈ వ్యవహారం ఇలాగే సాగితే సంఘాలలో కూడా గో ల్మాల్ జరగడం ఖాయం. అధి కారులు అడ్డంగా సంపాదించు కోవడం ఖాయం ..అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలని సంఘాల సభ్యులు కోరుతు న్నారు......భయపడ్డరా ఎన్టీ .. నిధులు మళ్ళీ వెనక్కి జమ చే సినట్లు సమాచారం అందింది. మొత్తం రూ .3.5 లక్షలు విత్ డ్రా అయితే మళ్ళీ ఆ నిధుల నుండి లక్షా డెబ్బది వేలకు పై గా అదే ఖాతాలో డిపాజిట్ చే సి నట్టు విశ్వసనీయ సమాచా రం.. ఉన్నతాధికారులు కల్పిం చుకొని తప్పులకి పాల్పడిన సి బ్బంది పై చర్యలు తీసు కోవా లని కోరుతున్నారు. ఒక వేళ ఈ వ్యవహారం ఇలాగే వదిలే స్తే సంస్థ మనుగడ కష్టమేన ని పలువురు చర్చించు కుంటు న్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన గుబ్బ గ్రామస్తులు





**అనిల్ జాధవ్ పనితనాన్ని చూసే పార్టీలోకి వచ్చాం -గుబ్బ గ్రామస్తులు**

**గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాధవ్**

**ఇచ్చోడ రూరల్ ఫిబ్రవరి 14, (ప్రజా జ్యోతి) :** ఇచ్చొడ మండలంలోని గుబ్బ గ్రామస్తులు శుక్రవారం మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి ఆధ్వర్యం లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధ వ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన గ్రామస్తులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా గ్రామస్తులు మాట్లాడుతూ అభివృద్ధి చేసే సత్తా ఉన్న ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ ని చూసి పార్టీలోకి రావడం జరిగిందని, కేసీఆర్ సంక్షే మాలే తెలంగాణ కు శ్రీరామ రక్షగా భవించామని అందుకే పార్టీలోకి గ్రామస్తుల మంత చేరామని అన్నారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుం దని, అభివృద్ధి చేయాలంటే కే సీఆర్ కె సాధ్యమని,గిరిజన గ్రా మాలకు పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్ దని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా సంప్రదించా లని 24 గంటలు గ్రామానికి అండగా ఉంటానని భరోసా క ల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివారెడ్డి, విజయ్ రెడ్డి, గణేష్ లు తదితరులు పా ల్గొన్నారు.

# ఘనంగా బీమా బాయి171వ జయంతి



జెత్వాన్ బుద్ధ విహార్ వాంకిడి

**వాంకిడి, ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి ):** కొమురం భీమా ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని జెత్వాన్ బుద్ధ విహార్ లో శుక్రవారం అంబేద్కర్ తల్లి భీమా భాయ్ రాంజీ సత్పాల్ గారి 171వ జయంతిని భారతీయ బౌద్ధ మహా సభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహ సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు జయరాం ఉప్రే లు మాట్లాడుతూ తన జీవితకాలంలో కేవలం 42 సంవత్సరాలు మాత్రమే బ్రతికినా, బీమా భాయ్ 14 మంది సంతానాన్ని జన్మ నిచ్చిందని, చివరి వాడైన టువంటి భీమ్రావ్ అంబేద్కర్ ను చదివించడం లో అనేక కష్టాలను సహిం చి ఉన్నత విద్యా వేత్తను, ఈ దేశానికి రాజ్యాంగ నిర్మాతను, అందించిన మహనీయు రాలు ఆమె అని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్క తల్లి తన బిడ్డలను చదివించడానికి అంబేద్కర్ తల్లి భీమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలని వారన్నారు. మహనీయుల జయంతి వర్ధంతులను నిర్వహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని యువకులకు ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్,ఉపాధ్యక్షులు దుర్గ హంస రాజ్, ఎస్ ఎస్ డి ఇంచార్జ్ దుర్గం సందీప్, బౌద్ధ సమాజ అధ్యక్షులు విలాస్, రాజేంద్రప్రసాద్, బౌద్ధ ఉపాసకులు పాండు జి,నాయకులు రోషన్ ,అరుణ్ , విజయ్, శ్యామ్ రావు, దిలాజి, వివేక్, బల్వంత్,ఇంద్రజిత్, ప్రతాప్ , రమేష్, రాజేశ్వర్ , దేవాజీ, దుర్గం మనోజ్, జాడే రమేష్, దుర్గం చింటూ, విద్యాసాగర్ , మహేష్,మహేందర్, శ్రీధర్, ప్రదీప్ ,పాల్గొన్నారు.

## కులగణన సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**వాంకిడి, ఫిబ్రవరి 14,( ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వేపై సంచలన నిర్ణయం తీసుకున్నదని సర్వేలో పాల్గొనని వారికోసం మరోసారి అవకాశం ఇస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క తెలిపిన నేపథ్యంలో తెలంగాణ ప్రజలు కులగనన సర్వేను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ శుక్రవారం ప్రకటన లో తెలిపారు సర్వేలో భాగంగా ఈనెల 16 నుంచి 28 వరకు వివరాలు ఇవ్వాలని సూచించారు సర్వేలో 3.1% మంది ప్రజలు పాల్గొనలేదని కొత్త సర్వేలో వారు వివరాలు ఇచ్చి రాష్ట్ర జనాభా లెక్కల్లో పేరు వచ్చేలా చూసుకోవాలని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణన లో ప్రజలు పాల్గొనాలని నారాయణ ప్రజలకు , విజ్ఞప్తి చేశారు.

## బిజెపి ఎంఎల్ సి అభ్యర్థులను గెలిపించండి



రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి పిలుపు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి) :** రాబోయే శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజున కాగజ్ నగర్ పట్టణ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాల్క కొమరయ్య బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని అన్నారు . శాసన మండలి లో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చుడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. సమావేశానికి పట్టణ అధ్యక్షులు శివకుమార్ ఆధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరభద్ర చారి, అశోక్, అర్జున్, రాణి, నానాజీ, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

# "స్థానికం" లో హస్తం మెజార్టీ సాధించేనా !

## పథకాల అమలుపైనే ఆశలు

## విమర్శలతో ప్రతిపక్షాల దూకుడు

**అలంపూర్, ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి) :** అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను గెలుపొందినది. నడిగడ్డలోని అలలంపూర్, గద్వాల నియోజకవర్గాలకు వచ్చేసరికి కాంగ్రెస్ గాలి కృష్ణా నది అవతలనే ఆగిపోయింది. అలంపూర్, గద్వాలలో బిఆర్ఎస్ గెలుపొందినది. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లోనైనా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధించేనా అనే ప్రశ్న తలెత్తుతుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీల అమలుతో ప్రజలను మెప్పించగలిగితే రాబోయే స్థానిక ఎన్నికల్లో మెరుగుపడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలలో ప్రధానమైనవి ఆరు గ్యారెంటీలు ఉన్నాయి. పథకాల నిర్వహణ విషయాలు అధికార యంత్రాంగం ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించడం లేదని తెలుస్తోంది. ఉదాహరణకు సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారా లేదా అనే విషయాలపై పౌరసరఫరాల శాఖ అధికారులు వివరాలు తెలపాల్సి ఉంది. ఎన్ని కుటుంబాలు సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్ ను పొందుతున్నారు. సబ్సిడీ అమౌంట్ జమ అవుతుందా? తదితర విషయాలు ప్రజల్లో చర్చనీయాంశంగా ఉన్నాయి. రైతుల రుణమాఫీ ఏ మేరకు జరిగింది. ఎంతమంది రైతులు లబ్ధి పొందారు అనే విషయాలను సంబంధిత అధికారులు పేపర్ ప్రకటన ద్వారా కూడా తెలపడం లేదు. గత పది ఏళ్లలో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుండి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారా అని అర్హులైన లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ పథకాల గురించి స్పష్టత ఇవ్వాల్సిన అధికార యంత్రాంగం మండల స్థాయిలో, గ్రామస్థాయిలో నోరు మెదపడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వ పనితీరుపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోకుండా సోషల్ మీడియాలో సైతం విమర్శిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలతో ప్రతిపక్షాలు సఫలీకృతమయ్యాయి. అధికార పార్టీ తరపున మాట్లాడే పరిస్థితి నియోజకవర్గంలో లేదని చెప్పవచ్చు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టి ప్రజలతో మమేకమయ్యే పరిస్థితి లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో బాగా పనిచేశారని ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ నాయకులకు నామినేట్ పదవులతో సన్మానిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో కూడా ఎలాగైనా పట్టు సాధించాలని గ్రామాల్లోని నాయకులతో ప్రతిపక్షం దోస్తీ కడుతూ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. స్థానిక ఎన్నికల్లో నైనా కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధించేందుకు నామినేట్ పదవులు పొందిన నాయకులు, మండల స్థాయి, గ్రామస్థాయి క్యాడర్ తో కలిసి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సందట్లో సడే మియా అన్నట్లు స్థానిక ఎన్నికల్లో కొంతైనా మెరుగు అవ్వాలని నియోజకవర్గంలో బిజెపి పావులు కదుపుతుంది.

# అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలి







**-ప్రజా పాలనలో రహదారులకు మహార్దశ**

**-పాఠశాల భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి**

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం తెలకపల్లి,తాడూర్ మండలాలలో నూతనంగా నిర్మించే బీటీ రోడ్డు పనులను భూమి పూజలు,శంకుస్థాపనలు నిర్వహించారు.తాడూరు మండల పరిధిలోని ఇతోల్ గ్రామం నుండి కొమ్ము గట్టు తాండ వరక 2.60 కోట్లు,గుంతకోడూరు నుండి యాదిరెడ్డిపల్లి గ్రామం వరకు 2.90 కోట్ల రూపాయలతో నూతనంగా మంజూరు అయిన బీటి రోడ్లను యాదిరెడ్డిపల్లి వద్ద శంకుస్థాపన పూజలు చేశారు.అనంతరం కామ్మరెడ్డి పల్లె గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా పాఠశాల భవనం పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడూరు మండలం లో మొత్తం 50 కోట్లకు పైగా రైతుల రుణమాఫీ చేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు,ఆయా గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి శివ స్వాములకు అన్నప్రసాద పంపిణీ



**నాగర్ కర్నూల్, ఫిబ్ర వరి 14ప్రజా జ్యో తి :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ బస్ స్టాండ్ ఎదు రుగా గల లలిత సహస్రనామ సేవా సమితి ఆధ్వర్యంలో 12 వార్షిక శ్రీశైలం పాదచార శివ స్వా ములకు ఈ నెల 15 శనివారం నుండి 25 వ, తేది వరకు అన్నప్రసా ద,పండ్లు ఫలహార పంపిణీ నిర్వహించనున్నట్లు లలిత సహస్రనామ సేవా సమితి అధ్యక్షురాలు కొత్త రేవతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత 11 సంవత్సరాలుగా శివ స్వాములకుఅన్న ప్రసాద పంపిణీ సేవలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు .మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని శివదీక్ష లో ఉన్న కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర ప్రాంతాల నుండి కాలినడకన వెళ్లే శివ స్వాములకు వారి వెంట కాలినడకన శ్రీశైలం వెళుతున్న భక్తులకు నేటి నుండి శివరాత్రి వరకు ప్రతిరోజు ఉదయం సమయంలో పండ్లు,మధ్యాహ్నం అన్న ప్రసాదం, సాయంత్రం పండ్లు,అల్పా హారం,త్రాగునీరు,ప్రథమ చికిత్స సేవలు ప్రత్యేకంగా ఓంనగర్ కాలనీ శ్రీదేవి డెంటల్ ఆసుపత్రి పక్కన ఏర్పాటు చేసిన శిబిరంలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9010423434లో సంప్రదించాలని ఆమె తెలిపారు.

# విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి





**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం తిమ్మాజిపేట మండలం నేరెళ్లపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 53 లక్షలతో నూతనంగా నిర్మించిన అధనపు తరగతి గదులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో శ్రద్ధగా చదివి పాఠశాలకు,తల్లిదండ్రులకు,పుట్టిన గ్రామానికి మంచి పేరు తేవాలాని అన్నారు.విద్యార్థుల కోసం తరగతి గదులలో కూచుకుళ్ళ ఫౌండేషన్ ద్వారా అన్నీ తరగతులలో బోర్డులను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు,వెంకటరామిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాధవ్,హర్షవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,వివేక్ రెడ్డి, జమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధిక దిగుబడి మొక్క జొన్న రకాలను వాడాలి

**-శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సుజాత**

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** మొక్కజొన్న పంటను పండించే రైతులు అధిక దిగుబడి ఇచ్చే రకాలను వాడాలని శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సుజాత అన్నారు.శుక్రవారం పాలెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మొక్కజొన్న పరిశోధన రాజేందర్ నగర్ వారి నూతన మొక్కజొన్న ప్రథమ శ్రేణి ప్రదర్శనలో భాగంగా ఖానాపూర్ గ్రామంలో క్షేత్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారుడాక్టర్ ఎం. సుజాత మాట్లాడుతూ ప్రధాన ంగా పత్తి పండించే రైతులు మొక్కజొన్న పంటలో అధిక దిగుబడి ఇచ్చే రకాలను వాడాలని,అదేవిధంగా సరైన సమయంలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించి అనేక లాభాలు పొందాలని



అన్నారు.ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు,95 మంది రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన



**అలంపూర్, ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో రోడ్డు భద్రతపై వాహనదారులకు పోలీసులు శుక్రవారం అవగాహన కల్పించారు. అలంపూర్ నుండి తుంగభద్ర నదిపై ర్యాలంపాడు వైపు వెళ్లే వాహనదారులతో పోలీసులు కానిస్టేబుల్స్ మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. ఆన్ లైన్ మోసాలకు గురి కావద్దని సూచించారు. వాహనదారులకు అవగాహన కల్పించిన వారిలో కానిస్టేబుల్స్ ఆంజనేయులు, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

## పరీక్షల సమయంలో భయం వీడి ప్రణాళికతో చదవాలి



**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పరీక్షల సమయంలో భయం వీడనాడి ఏకాగ్రతతో చదివితే పరీక్షలను సులభంగా రాయవచ్చని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం విద్యార్థులకు సూచించారు. జిల్లా సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సుఖ జీవన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాల పదో తరగతి విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలపై నిర్వహించిన ప్రేరణ తరగతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని, ఉపాధ్యాయులు బోధించిన ప్రతీ అంశాన్ని శ్రద్ధగా అర్థం చేసుకుని ప్రశాంతగా పరీక్షలు రాయాలన్నారు. పదో తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో విద్యార్థుల్లో భయాన్ని తొలగించడానికే ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అనవసరమైన ఆలోచనలు చేయకుండా ఏకాగ్రతతో ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలన్నారు. ఏదైనా సందేహం ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. భయంతో రాయడం వల్ల మార్కులు తక్కువగా వస్తాయని, భయం వీడి పరీక్షలు రాస్తే మంచి మార్కులు వస్తాయని తెలిపారు. విద్యార్థులు కష్టాన్ని ఇష్టంగా భావించి, కాలాన్ని వృథా చేయకుండా ప్రణాళికతో చదివి అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు. సైకాలజిస్ట్ లక్ష్మణ్, వివిధ సబ్జెక్టులో నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు అత్యధిక మార్కులు సాధించడానికి పాటించాల్సిన మెళకువలను వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిం అలీ అప్సర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, సహాయ అధికారులు శ్రీరామ్, శ్రీకర్ రెడ్డి, పాండు నాయక్, ఆయా సంక్షేమ శాఖల హాస్టల్ వార్డెన్లు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఏసీబీకి చిక్కిన పంచాయతీ సెక్రటరీ



**-ఇలాంటి కకృతి అధికారులను పట్టియడమే కరెక్టు**

**-అలంపూర్ ప్రజల్లో విమర్శ ఆత్మకంగా గుసగుసలు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 14:** శుక్రవారం రోజున అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డీ డీపీవో సూచన మేరకు 2లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ కి పుల్లూరు గ్రామ శివారులో ఓ వెంచర్ మేనేజర్ తో డీపీవో శ్యామ్ సుందర్ సూచనమేరకు రూ.2 లక్షల రూపాయలు తీసుకుంటుండగా ఏసిబి తన సిబ్బంది తో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న రు.డీపీవో కార్యాలయంలో సోదాలు చేస్తున్న ఏసీబీ,డీఎస్పీ అధికారులు.ఏసీబీకి దొరికిన అధికారులను బట్టి అనంతరం విమర్శ ఆత్మకంగా ప్రజలు మాట్లాడుతూ..ఇలాంటి నీచమైన కకృతి పడే అధికారులను ఇలాగే చేయాలి ఎందుకంటే వేలకు వేలు జీతాలు తీసుకుంటూ మళ్లీ ప్రజల నుంచి డబ్బులు ఇస్తేనే పని అయితది లేకపోతే లేదు అంటూ ప్రజలను ఏడుస్తున్న అధికారులకు ఈ విధంగా ఏసీబీ అధికారులకు పట్టియడము తప్పేమీ లేదు అంటున్నారు ప్రజలు.

# సామాజిక భాద్యత తో ప్రజా సంఘాలు పనిచేయడం అభినందనీయం..

**సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్**






**ఆత్మకూరు, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** ప్రజా సంఘాలు సామాజిక భాద్యత తో పనిచేయడం అభినందనీయమని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో మహిళా సహాయత కమిటీ సభ్యులకు లింగాధారిత హింస నివారణ, పరిష్కారా లపై శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడారు. మహిళలు సామాజిక చైతన్యం లో ముఖ్య పాత్ర వహిస్తూ, గ్రామంలోని సమస్య లను పరిష్కరిస్తూ, అభివృద్ధి కి సహకరిస్తున్నారని, మహిళా సమస్య లను,కుటుంబ సమస్య లను కూడా గుర్తించి నివారించాలని అన్నారు. మహిళలు కుటుంబ అభివృద్ధి లోనే కాకుండా సమాజం లో కూడా గౌరవస్థితి లో ఉన్నారని అన్నారు. అలాగే మహిళ పైన, ఆడపిల్లలు పైన జరుగుతున్న దాడులు, హింస ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని, ప్రశ్నించాలని, ప్రతిఘటించాలని అన్నారు. గ్రామాలలో కుటుంబ హింస కు కారణాలను, సహకరించే వ్యవస్థ లను అందరికి తెలియజేయాలని అన్నారు. సంస్థ సమస్య లలో ఉన్న మహిళ లకు వృత్తి నైపుణ్య కార్యక్రమాలు, అవసరం అయిన కుటుంబాలకు కౌన్సిలింగ్, హక్కులు కల్పించడానికి న్యాయ సహాయం, అందిస్తున్నారని అన్నారు. హనుమకొండ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఈ రజిత మాట్లాడుతూ.. మహిళా సమస్య లపై అందరు మాట్లాడాలని, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మహిళలకు సహకరం అందించి, రక్షణ కల్పించే వ్యవస్థ ల సమన్వయం తోసమస్యలు ఎదుర్కొంటున్న, హింస కు గురైన మహిళలకు లకు గ్రామస్థాయి మహిళా సహాయత కమిటీలు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమం లో యూత్ ఆధ్యక్షులు సురేష్, రైతు సంఘ అధ్యక్షులు సాంబయ్య, వి ఓఏ జయ, ప్రభాకర్, అంగన్వాడీ టీచర్ విజయ, ఆత్మకూరు మండలం ఆత్మకూరు,కామరం, అగ్రహంపాడు, పెద్దాపూర్, అక్కంపేట మహిళా సహాయత కమిటీ సభ్యులు, సర్వోదయ సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్ పాల్గొన్నారు.

# తునికాకు టెండర్ల పైన ప్రభుత్వనిర్లక్ష్యం సరికాదు

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**



**కొత్తగూడ ఫిబ్రవరి14 ప్రజా జ్యోతి :** తునికాకు టెండర్లు ఇంకెప్పుడు పిలుస్తారు తునికాకు ప్రూనింగ్ సీజన్ దాటిపోతున్నా ఇప్పటివరకు రాష్ట్రంలో తునికాకు టెండర్లను పిలవకపోవడంలో ఆంతర్యమేమిటని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ప్రశ్నించారు.ఈరోజు కొత్తగూడ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఒరిస్సా, మధ్యప్రదేశ్,చత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాలలో తునికాకు టెండర్లు ఖరారయ్యాయని తెలంగాణ రాష్ట్రంలో ఒక్కసారి కూడా టెండర్లు పిలవకపోవటం శోచనీయమన్నారు. అటవీప్రాంతం లోని ఆదివాసీ, గిరిజన పేదవర్గాల వారికి వేసవిలో ఉపాధి కల్పించే తునికాకు ద్వారా ప్రభుత్వం కోట్ల రూపాయల లాభాన్ని గడిస్తున్నదని,అయినప్పటికీ సకాలంలో టెండర్లు పిలవకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి మాసంలోనే టెండర్లు నిర్వహించే ప్రభుత్వం, అటవీశాఖ ఇంతవరకు ఎందుకు టెండర్లు పిలవలేదని ఆయన అన్నారు.ఫిబ్రవరి మొదటి వారంలో ప్రూనింగ్ నిర్వహిస్తేనే నాణ్యమైన తునికాకు వస్తుందని కానీ ఫిబ్రవరి మధ్యలోకి వచ్చినా టెండర్ల నిర్వాహణే ఇంకా మొదలు పెట్టలేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ రాష్ట్రంలో తునికాకు సేకరణ కూలీలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఐలయ్య అన్నారు.తునికాకు టెండర్ల ఆలశ్యంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని,వాటన్నింటినీ నివృత్తి చేసి తక్షణమే టెండర్లు పిలిచి ఏజెన్సీ ప్రజలు ఉపాధి కోల్పోకుండా చూడాలని డిమాండ్ చేశారు.మన రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు ఆలశ్యం చేయటం వలన కాంట్రాక్టర్లు పక్క రాష్ట్రాలకు వెళ్ళి అక్కడ తునికాకు యూనిట్లు తీసుకొన్నారని,ఇప్పుడు టెండర్లు పెట్టినా ఆకు దిగుబడి రాదనే కారణంగా కాంట్రాక్టర్లు ముందుకు రారని అన్నారు. ఏజెన్సీ ప్రజల ఉపాధి విషయంలో ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించటం సిగ్గు చేటన్నారు.వెంటనే టెండర్లు నిర్వహించకపోతే ప్రజాందోళన నిర్వహించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమ ంలో సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు, తాటి రామయ్య, మద్దెల వెంకటేష్, ఈసం రామస్వామి, ఈసం సారయ్య,మద్దెల విజయ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ జిల్లా టీ.ఎస్.జే.యూ నూతన కమిటీ ఎన్నిక.



**జిల్లా అధ్యక్షులుగా ఎడ్ల సంతోష్.**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 14. :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(ఎన్.యూ.జే.ఐ) నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు గా ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులుగా బండారి రాజు, గట్టు రవీందర్,అరిగేలా జనార్దన్,సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు, కడ పాక రవి,బొచ్చు భూపాల్,ఆర్గనైజింగ్ సెక్రటరీ సల్పాలా తిరుపతి, కోశాధికారి గా సంగెమ్ శేఖర్,మీడియా ఇంచార్జి గా కార్కూరి సతీష్,ఈసి సభ్యులుగా వ్యాంసాని రాజు,కె. దేవేందర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు మాట్లాడుతూ టీ.ఎస్.జే.యూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జర్నలిస్ట్ సమ స్యల పరిష్కారం కు,హక్కుల సాధనకు జిల్లా కమిటీ పని చేస్తుందని,తమకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ లకు,తమ ఎన్నికకు సహకరించిన జిల్లాలోని జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# అమర జవాన్ల త్యాగం మరువలేనిది



**తొర్రూరు, ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి ) :** పుల్వామ లో అమరులైన వీర యోధుల ను స్మరిస్తూ శుక్రవారం తొర్రూరు పట్టణంలో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆద్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు మాట్లాడుతూ 2019లో జమ్మూ నుంచి శ్రీనగర్ వెళుతున్న భారత సైనికులపై పుల్వామ వద్ద పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్ర మూకలు దొంగచాటుగా బాంబు దాడుల కు ఫాల్పడి 20మంది ని పొట్టన పెట్టుకున్నారని,పుల్వామ అమర జవాన్ల త్యాగం మరువలేనిది అని వారి ఆత్మ లకు శాంతి చేకూరేలా ప్రతీ భారతీయుడు ఈరోజు వారికి నివాళులు అర్పించాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోడీ పుల్వామ దాడికి పాల్పడిన ఉగ్ర మూకలను సర్జికల్ స్ట్రైక్స్ చేసి అంతమొందించి ప్రతీకారం తీర్చుకున్నాడు అని, దాయాదులు మరోసారి భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చావుదెబ్బ తీసశాడని,భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా ధేశ భద్రత కోసం రాజీ లేని నిర్ణయాలు తీసుకోవడం అని తెలిపారు.ధేశం కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా బలిదానం చేసిన అమర జవాన్ల కుటుంబాలకు ధేశం యావత్తూ అండగా ఉంటుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు, జిల్లా, మండల నాయకులుఎనగందుల శ్రవణ్, అలిసెరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య, గద్దల శేఖర్, గట్ల భరత్, జలగం రవి, దేవరకొండ విష్ణు, నూకల నవీన్, శీలం శ్రీనాథ్,గంధం రాజు, కుమ్మరికుంట్ల శివ, తాటి జగదీష్, నడిగడ్డ సందీప్, పప్పు శెట్టి సంతోష్,నర్కుటి ఛలపతి రాజ్,ధరావత్ తేజస్, రాజశేఖర్, సందీప్, శ్రీనివాస్, సుధాకర్, శ్రీకాంత్ ,మచ్చ ఉదయ్,కక్కెర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు.





**రాయపర్తి , ఫిబ్రవరి 14 ,ప్రజా జ్యోతి. :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు,మరియు పెరికేడ్ గ్రామ పార్టీ నాయకులు,మాజీ టి. పి. సి .సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ని, మరియు ఆకుల సురేందర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ, అభిమానాన్ని చాటుకున్న వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరు దామోదర్, పెరికేడు గ్రామపార్టీ అధ్యక్షులు తీగాల సాయిలు,మండల ముఖ్య నాయకులు:-తౌడిశెట్టి రామారావు, ఎండి నయీమ్,సుతారి యాదగిరి, బండి కుమార్, నారాయణ,ఆకారపు వెంకటాచారి,ఎడపెల్లి నరేందర, బండి చిన్న కుమార్,కోరుకొప్పుల సుధాకర్,గడ్డం సుధాకర్,వేర్పుల యాకయ్య,గారి నరేష్,గారే వెంకన్న, సేనాపతి ,పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన జీ.కే.రాంబాబు



**గీసుగోండ,పిబ్రవరి14(ప్రజాజ్యోతి):** 16వ డివిజన్ ధర్మారంలో ఇటీవల మృతిచెందిన పర్శ కొమురమ్మ, అంకెశ్వరపు ఎల్లమ్మ,గట్టికోప్పుల శ్రీకాంత్,బలిజె సరస్వతి కుటుంబాలను శుక్రవారం రోజున బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు పరామర్శించి ఆర్థిక సహాయం ఒక్కొక్క కుటుంబానికి 50కెజిల బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్,కంది క్రాంతికుమార్,బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు అరే కుమారస్వామి,సుంకరి రాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి శంకతల శ్రీనివాస్,బైకని వెంకటేష్,బీజేపీ నాయకులు నాగరాజు,పొలాబోయిన నవీన్,విజయ్,తదితరులు పాల్గొన్నారు

# మారమ్మ పండుగలో పాల్గొని బోనమెత్తిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్వినీ రెడ్డి.





**రాయపర్తి, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి.:** రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో మారమ్మ తల్లి పండుగలో పాల్గొని బోనం ఎత్తిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి .పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో జరిగిన మారమ్మ తల్లి బోనాల పండుగలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు అందాలని వారు ప్రార్థించారు. గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు మన అనుబంధానికి నిదర్శనం అని, ప్రజల ఐక్యతకు, సమాజ శ్రేయస్సుకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో కీలకమని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.భక్తుల నడుమ ఎమ్మెల్యే పాల్గొనడంతో గ్రామంలో ఉత్సాహ పూరిత వాతావరణం నెలకొంది. గ్రామస్థులు, మహిళలు వారికి సాదర స్వాగతం పలికారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయ క్, మాజి.టి. పి.సి.సి కార్యదర్శి బి ల్ల సుధీర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉల్లెంగ్గల యాదగిరి తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏవివి కళాశాలలో 'ప్రేమ మరియు లక్ష్యం' పై చర్చా గోష్టి




**- యువత లక్ష్యాన్ని ప్రేమించి ఉన్నత శిఖరాలను అందుకోవాలి**

**- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఏవివి జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం యువ విద్యార్థులకు ప్రేమ వర్సెస్ జీవిత లక్ష్యంపై చర్చ గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ అధ్యాపకురాలు సైకాలజిస్ట్ డాక్టర్ ఎస్ అనిత హాజరై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత లక్ష్యం వైపా ప్రేమవైపా అనే దానిపై విస్తృతమైన చర్చ జరిపి చివరకు ఉన్నతమైన లక్ష్యం వైపే యువత మొగ్గు చూపారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు, అనిత విద్యార్థులను అభినందిస్తూ యువతకు ఇప్పుడున్న పరిస్థితులలో ప్రేమ కన్నా లక్ష్యం ఎంతో ముఖ్యమని, జీవితంలో స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానినే ప్రేమించాలని అన్నారు. లక్ష్యంపై ఇష్టంతో కొంత త్యాగము, ఓర్పు, కష్టాన్ని తట్టుకునే శక్తి లభిస్తుందని తద్వారా మీ లక్ష్యం చేరుకోవడం చాలా సులువుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థితికి/ స్థానాలకు చేరుకున్నాక మీరు ఎలాంటి నిర్ణయం తీసుకున్న దాదాపు అది మీకు సత్ఫలితాన్ని ఇస్తుందని అన్నారు. కావున ముందు లక్ష్యాన్ని ప్రేమించి సమాజంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని వాలంటీర్లను కోరారు. అనంతరం పుల్వామాలో జరిగిన టెర్రరిస్ట్ దాడిలో మరణించిన భారత వీర జవానులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు రమ్య, సీనియర్ వాలంటీర్ దేవిశ్రీ ప్రసాద్, దస్తగిరి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

**వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ) :** అన్న అని పిలిస్తే నేను ఉన్నాను అంటూ పలికే వ్యక్తి ప్రజా సేవే ధ్యేయంగా నిరంతరం జనమే తన బలమని నమ్మే నిస్వార్ధ నాయకుడు ఈగ మల్లేశం అని బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి అన్నారు. శుక్రవారం కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్, పద్మశాలీ సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం జన్మదిన వేడుకలను వర్ధన్నపేట పట్టణంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి హాజరయ్యారు. మొదట మండలం ఇల్లంద గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఈగ మల్లేశం జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు.అనంతరం ఈగ మల్లేశం స్వగృహంలో నిర్వహించిన వేడుకల్లో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధులు,సీనియర్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మిఠాయిలు పంచి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. తదనంతరం వర్ధన్నపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి పిట్టల భాస్కర్, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ,ప్రెస్ క్లబ్ సభ్యులు కత్తి వేణు కుమార్,గడ్డం నాగరాజు, సమ్మెట రాజు,సట్ల అనిల్,పసునూరి మురళి,ఆభర్ల బాలకొమురయ్య,నాయకులు పెంచికల కుమారస్వామి,తుమ్మల యాకయ్య,ఏరుకొండ వేణుగోపాల్ రావు,మాజీ సహకార సంఘం డైరెక్టర్ కంకర శ్రీనివాస్,కొండేటి శ్రీనివాస్,పిట్టల రాజు, పెదగోని కవిరాజు,సిలువేరు రాజుకుమార్,పుట్ట రఘు గౌడ్,జర్నలిస్టులు మహ్మద్ అజిజుద్దీన్,రాజు, నరేష్,వివిధ సంఘాల నాయకులు,వివిధ గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.


# న్యాయమూర్తులు న్యాయవాదులపై జరిగే దాడులు న్యాయవ్యవస్థపై జరిగే దాడులే



**బార్ అసోసియేషన్ తొర్రూరు**

**తొర్రూరు, ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి ) :** రంగారెడ్డి కోర్టులో గురువారం ఒక మహిళా జిల్లా న్యాయమూర్తి పై ఒక ముద్దాయి దాడి చేసిన సంఘటన న్యాయవ్యవస్థకే తీవ్రమయిన అవమానమని తొర్రూరు బార్ అసోసియేషన్ ఖండించింది. ఇటీవల న్యాయవాదులపైనే దాడులు జరగడం దారుణమంటే, నిన్న న్యాయమూర్తిపై ఏకంగా ముద్దాయి దాడి చేయడం చూస్తుంటే, సమాజం ఎటువైపు వెలుతుందో ప్రజలు ఆలోచించుకోవాలని, ఈ పరిణామాలు సామాన్య ప్రజల్లో అభద్రతా భావం పెంచేవిదంగా, న్యాయ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లేలా ఉంటుందని అందుకు రాష్ట్రంలోనూ, దేశంలోనూ జరిగే ఇటువంటి సంఘటనలే నిదర్శనమని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కలువకొలను ప్రవీణ్ రాజు జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం పేర్కొన్నారు.న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న న్యాయమూర్తులు మరియు న్యాయవాదులపై నిత్యం జరుగుతున్న దాడులు అమానవీయమని, భాద్యులైన ముద్దాయిని తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలను మా న్యాయవాదులు ఉపేక్షించేది లేదని, దేశంలో ఏ వర్గం నుండి ఎక్కడ అన్యాయం జరిగినా ఐక్యతతో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న, వల్లపు మహేష్, వెంకటేశ్వర స్వామి, రఘురామ్ రెడ్డి, వల్లపు అయిలోని,బానోత్ లాలు, బాషిపంగు వెంకటేశ్వర్లు, క్రుపావతి,యాకేందర్, నర్కుటి గోపాల్, విజయ, గంపల ప్రవీణ్, సూరెపల్లి శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొని ప్లేకార్డులు ప్రదర్శిస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు.

# మారెమ్మ దుర్గమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొన్నా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి. :** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో శుక్రవారందుర్గమ్మ తల్లి పండుగ%-% సందర్భంగాఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు దుర్గమ్మ తల్లి ని, మారెమ్మ తల్లి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీతి నిజాయితీలకు మారు పేరు... ఆదర్శ మూర్తి దామోదర సంజీవయ్య

– మాడుగుల శ్రీనివాస్, డాక్టర్ జాడి రాజు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి ):** భారతదేశ రాజకీయ చరిత్రలో 39 సంవత్సరాల అతి చిన్న వయసులోనే దళిత ముఖ్య మంత్రిగా, కేంద్ర మంత్రిగా... ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షుడిగా సేవలందించిన ఘనత ఆయనది... తన హయాంలో ఆరు లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసినా... తనకంటూ సొంత గూడు కట్టుకోని ఆదర్శమూర్తి దామోదర సంజీవయ్య అని అన్నారు దళిత సంఘాల నాయకులు పలువురు. సంజీవయ్య జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదు చుట్టుపక్కల కులమత బేధాలు లేకుండా పేద ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు,సాగు భూములు ఆరు లక్షల ఎకరాల భూమీ పంపిణీ చేసిన ఘనుడు మహోన్నత వ్యక్తిత్వం గల వ్యక్తి దామోదర సంజీవయ్య అన్నారు.నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం 1960 నుంచి 1962 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి తర్వాత కాలంలో నెహ్రూ క్యాబినెట్లో కేంద్ర మంత్రిగా,ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పని చేసిన మొట్టమొదటి దళిత నాయకుడు దామోదర సంజీవయ్య అన్నారు. ఇన్ని పదవులు అనుభవించిన తనకంటూ సొంతఇళ్ళు కూడా నిర్మించుకోలేని సంజీవయ్య నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమని,ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అనంతరం డాక్టర్ జాడీ రాజు అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులు ముండ్లగిరి కాంతయ్య,రాష్ట్ర నాయకురాలు పెరుమళ్ళ ధనమ్మ, వనపట్ల శోభ, మాజీ సర్పంచ్ బైరం బిక్షం, సీనియర్ జర్నలిస్ట్ జంగా లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మన దైవం పండుగ... రావాలి మీరంతా తప్పక...!

సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలంటూ హమాలీ వర్కర్లను కోరిన అఖిలపక్ష నాయకులు





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడలో నేడు జరగనున్న గిరిజనుల ఆరాధ్య దైవం సంత సేవాలాల్ మహారాజ్ 286 వ, జయంతి ఉత్సవాలకు వేలాదిగా తరలిరావాలని అఖిల పక్షం నాయకులు మిర్యాల గూడలోని పలు ప్రాంతాలలో హమాలీ వర్కర్స్ ను ఆహ్వానించారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ జయంతి ఉత్సవాలు మిర్యాలగూడ లోని ఎఫ్ సి ఐ, రైల్వే, వేర్ హౌసింగ్ వద్ద పనులలో ఉన్న హమాలీల వద్దకు చేరుకున్న అఖిలపక్షం నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, తాజా మాజీ ఎంపీపీ నందిని రవితేజ నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగు నాయక్, సిద్దు నాయక్, దశరథ నాయక్ లు మాట్లాడుతూ ప్రతి ఏటా బంజారాలో అత్యంత వేడుకగా జరు పుకునే సంత్ సేవాలాల్ వేడుకల్లో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నుండి ఎన్ఎస్పి క్యాంపు లోని బంజారా భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించబడు తుందని అనంతరం మహా భోగ్ బండారు కార్యక్రమం, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. మన కుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న సేవాలాల్ జయంతి ఉత్సవాలకు కుటుంబ సమేతంగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతారాం నాయక్,లింగ నాయక్ మక్లా నాయక్, జవహార్ నాయక్, బిచ్య నాయక్,భాగ్య నాయక్, శ్రీను, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ ట్రైసైకిల్ అందించండి అంటూ వికలాంగుడి మనోవేదన

25 సంవత్సరాలుగా ట్రైట్కసైకిల్ నోచుకోని వికలాంగుడు



**గరిడేపల్లి,ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):** మోటర్ ట్రైసైకిల్ అందించాలంటూ విక లాంగుడు మనోవేదానికి గురవుతున్న సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం (అగ్రహారం) కుతుబుషాపురం గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆకుల రాజేష్ అనే వికలాంగుడు పుట్టుకతో ఫ్లోర్ వాకర్ తనకి కనీస అవసరాలకు వెళ్ళటానికి ఇబ్బందిగా ఉందని 25 సంవత్సరాలుగా ట్రై సైకిల్ కి దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు అందించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కాళ్లు,చేతులు లోపం ఉన్న నేను నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడినని వచ్చే పెన్షన్ తో ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి నాకు ఓపిక చచ్చిపోతుంది అన్నాడు.నా కుటుంబం మీద ఆధారపడి బ్రతుకుతున్న నన్ను లంచం ఇవ్వానిదే పని జరగదు అంటూ కొందరు అధికారులు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.లంచం ఇవ్వటం లేదు కాబట్టి నాకు ట్రై సైకిల్ రావటం లేదంటూ వాపోతున్నాడు.నూటికి నూరుశాతం వికలాంగుడనైనా నాకు కనీసం ట్రై సైకిల్ అందించకపోవడం దురదృష్టకరమంటున్నాడు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ అర్హులైన వికలాంగు లకు మోటర్ ట్రై సైకిల్ అందించాలని కోరుతున్నాడు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ

**గరిడేపల్లి,ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):** వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ను కోదాడ డిఎస్పిమామిళ్ళ శ్రీధర్ రెడ్డి తనిఖీ చేశారు.డీఎస్పీ కి ఎస్ఐ సిహెచ్.నరేష్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,క్రైమ్ రికార్డులను తనిఖీ చేశారు.పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు.సీసీ కెమెరాలు అవశ్యకత గురించి ప్రజలకు,వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలపై పోలీసులకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కలిగించారు.ఎవరైనా పోలీసుల సూచనలను బ్రేక్ చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్ఐ చలికంటి నరేష్,ఎఎస్ఐ రాములు,హెడ్ కానిస్టేబుల్ లక్ష్మినారాయణ,రైటర్ లింగయ్య,కానిస్టేబుల్స్, మహిళా కానిస్టేబుల్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కోదాడ లో మొట్ట మొదటి మల్టీ బ్రాండ్ ఆప్టికల్ స్టోర్ సిటి ఆప్టికల్స్







డాక్టర్ జాస్తి సుబ్బారావు

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి):** కోదాడలో సిటి ఆప్టికల్స్ మల్టీ బ్రాండ్ ఆప్టికల్ స్టోర్ ను శుక్రవారం డాక్టర్ జాస్తి సుబ్బారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ ప్రాంత ప్రజలకురేబాన్,క్రిజాల్,ఓటు, ఫాస్ట్రాక్ తదితర అంతర్జాతీయ కళ్ల జోళ్ళ బ్రాండ్ లు అందుబాటులో తెచ్చినందుకు అభినందనలు తెలిపారు. హుజూర్ నగర్ రోడ్డు లో తమ సొంత భవనంలోని కె.కె.ప్లాజాలో షేక్ కరీం % ఖాసీం బ్రదర్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిటి ఆప్టికల్స్ మల్టీ బ్రాండ్ ఆప్టికల్ స్టోర్ లో అన్ని రకాల కళ్ళ జోళ్ళను అతి తక్కువ ధరలకు అందించే ఉద్దేశంతో సిటీ ఆప్టికల్స్ ను ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు.ఇటువంటి అవకాశాన్ని కోదాడ పట్టణ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సిటీ ఆప్టికల్స్ వారు వ్యాపార రంగంలో మంచిగా రాణించాలని,దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్,లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి,కోదాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,వీరారెడ్డి, బైరు భాస్కర్ గౌడ్,ఉట్కూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది

విద్యా వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి):** గత పది సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా తాను పదవి విరమణ చేసిన నాటి నుంచి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పని చేశానని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల రాకతో చిన్న చిన్న ప్రైవేట్ పాఠశాలలు దివాలా తీశాయని ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. విద్యా వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు కృషి చేయడంతో పాటు విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ అమలకు కృషి చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న బిల్లులు, ఖాళీగా ఉన్న పోస్టులు, ప్రమోషన్లు వంటి విద్యారంగ సమస్యలు అన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో సూరం ప్రభాకర్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు స్వామి, పందిరి నాగిరెడ్డి, చిన్ని, గంగాధర్, నరేష్, ఎస్ఎస్ రావు, ప్రసాద్, విజయ భాస్కర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**నాంపల్లి, ఫిబ్రవరి,14(ప్రజా జ్యోతి):** శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నాంపల్లి మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 11నుంచి 13వరకు నిర్వహించినారు. ఈ టోర్నమెంట్లో మొదటి విజేతగా మల్లేపల్లి టీమ్, రెండవ విజేతగా భీమనపల్లి టీమ్,మూడవ నాంపల్లి టీమ్, నాల్గవ కోదండపురం, ఐదవ గర్నెకుంట, ఆరోవ అంగడిపేట బి, ఏడవ కుదబాక్ష్ పల్లి, మండల్ పోల్ టీం బోయగూడెం నిలిచాయి. ప్రైజ్ మనీ దాతలకు, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ కు శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం గెలుపొందిన విజేతలకు షీల్డ్ మరియు ప్రైజ్ మనీ బహుమతులు ప్రదానం చేశారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శీలం జగన్మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, నాయకులు ఎస్కే చాంద్ పాషా, మోర మురళీ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, వ్యాపారవేత్తలు లవయ్య, ఆనంద్ ,నాగరాజు, శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి, కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక వికాసం

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి క్రీడా పోటీలు

నల్ల బండ గూడెంలో కబడ్డీ పోటీలు ప్రారంభించిన ఎస్సై అనిల్ రెడ్డి



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి):** క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం కలుగుతాయని కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ మండలంలోని నల్లబండగూడెం లింగమంతుల జాతర సందర్భంగా స్థానిక యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభాను వెలికి తీయడానికి క్రీడా పోటీలు దోహదం చేస్తాయన్నారు క్రీడాకారులు క్రీడాలలో రాణించి కోదాడకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు క్రీడలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు క్రీడలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రమల సుశీల బెంజిమెన్, మాజీ ఎంపీటీసీ ఎర్రమల క్రాంతికుమార్, అల్స్ గాని శరభయ్య శరవయ్య ముంద్ర రంగారావు, మేకల ప్రతాప్, ముంద్ర శివరామకృష్ణ ,మాజీఉపసర్పంచ్ కొల్లూరి రామారావు, నేలవెల్లి నారాయణరావు, బట్టు కోటేశ్వరావు గోసు గోపీనాథ్, కలకొండ నాగేశ్వరరావు, ఎర్రమల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలి.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పైళ్ళ ఆశయ్య డిమాండ్....





**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):** భువనగిరి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం అవనగంటి స్వామి అధ్యక్షతన దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలన్నిటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉపాధి కల్పన వృత్తి ఆధునీకరణకు నిధులు కేటాయిస్తామని పది జిల్లాకు 10 కోట్లతోటి మోడ్రన్ ధోబి ఘాట్లు నిర్మిస్తామని, వృత్తిదారులందరికీ రూ.10 లక్షల తోటి రుణాలు అందిస్తామని పెన్షన్, రక్షణ చట్టం, రజక ఫెడరేషన్కు పాలకవర్గం తదితర హామీలన్నిటిని వెంటనే నెరవేర్చి వృత్తిదారులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ బోలగాని జయరాములు మాట్లాడుతూ వివిధ వృత్తులకు ప్రభుత్వ హామీలను అమలు పరచాలని స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు 42 శాతాన్ని వెంటనే అమలు చేసి, ఏబిసిడి వర్గీకరణ చేసి అందరికీ అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేబోయినా వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఆవనుగంటి స్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు వడ్డేమాన్ బాలరాజ్, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, ఎలిమినేటి నగేష్ ,వడ్లకొండ రమేష్, నమిలే కరుణాకర్, పొన్న ఉప్పలయ్య, బొడిగె నరసింహ, ఐతరాజు రాములు, పొడాల బిక్షపతి భువనగిరి శ్రీనివాస్

## వీరజవాన్లకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి ):** పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన భారత వీర జవాన్లకు శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు దైద శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హై స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమం లో జవాన్ల చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకు వెళుతున్న వాహనాల కాన్వాయ్ పై లేతిపుర సమీపంలో ఉగ్రవాదులు కారుతో ఆత్మహుతి బాంబు దాడి జరిపారని ఈ దాడిలో 40 మంది రిజర్వు పోలీస్ ఫోర్స్, సిఆర్పిఎఫ్ సైనికులు మరణించారన్నారు . దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగం గొప్పది అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధీరావత్ ధర్మానాయక్ మాట్లాడుతూ యువత భారత సైన్యంలో చేరి దేశానికి ఉన్నతమైన సేవలను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్ అడ్వకేట్ నరసింహ, దైద సంజయ్ కుమార్, పోలేపాక సురేందర్, ఉబ్బపల్లి శంకర్, చిలుముల చిన్నవెంకట్ ,దైద గోపి, చిలుమల కొండల్, దైద శ్రీకాంత్, షేక్ రోహిత్ , గూడపూరి విజయ్,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా పాలసీ పథకాన్ని గౌడ కులస్తులు సద్వినియోగం చేసుకోవాలి...



గడ్డం దశరథ గౌడ్.

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి) :** ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో గౌడ సంఘము కార్యాలయం లో అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గడ్డం దశరథ గౌడ్ మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రాణంతో పాటుపడే మన గౌడ వృత్తి ఎంతో ప్రమాదకరమైనదినీ. కాబట్టి పోస్టల్ డిపార్ట్మెంట్ ప్రవేశపెట్టిన ఈ ప్రమాద బీమా పాలసీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా సంఘంలోని సభ్యులకు నా సొంత డబ్బులతో కొండిన్య అసోసియేషన్ హాఫ్ నార్త్ అమెరికా వారు ఈ పాలసీ ఎందుకు తీసుకెళ్తున్నామని. కావున మన గౌడ కులస్తులు అందరూ కూడా దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు చందర్ గౌడ్ గౌడ సంఘం ఉపాధ్యక్షులు నాతి రాజు ప్రధాన కార్యదర్శి బొడిగ వెంకన్న డైరెక్టర్లు చెరుకు కృష్ణమూర్తి బత్తిని నర్సయ్య రంగ స్వామి,ది నాగరాజు గౌడ సంఘం నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

# రెంజల్ లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ









**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:నిజామాబాద్, ఫిబ్రవరి 14 :** నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, లోటుపాట్లు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు – మన బడి కింద ఇటీవలే నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను పరిశీలించారు.అనంతరం కలెక్టర్ రెంజల్ బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాగా, పాఠశాలలో 418 మంది విద్యార్థినులు కొనసాగుతున్నారని, పాఠశాలకు కొత్త బియ్యం నిల్వలు కేటాయించినందున వండిన సమయంలో అన్నం కొంత మెత్తగా అవుతోందని పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియా నజమ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన కలెక్టర్ సివిల్ సప్లైస్ డీ.ఎం కు ఫోన్ చేసి పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా పాత బియ్యం నిల్వలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాజా కూరగాయలు వినియోగించాలని, ఈగలు, దోమల బెడద లేకుండా పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రావణ్ కుమార్, స్థానిక అధికారులు పాల్గొన్నారు

# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

### . రెంజల్ లో పోలింగ్ కేంద్రాల పరిశీలన





**రెంజల్, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి ):** నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, లోటుపాట్లు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు – మన బడి కింద ఇటీవలే నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను పరిశీలించారు.అనంతరం కలెక్టర్ రెంజల్ బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాగా, పాఠశాలలో 418 మంది విద్యార్థినులు కొనసాగుతున్నారని, పాఠశాలకు కొత్త బియ్యం నిల్వలు కేటాయించినందున వండిన సమయంలో అన్నం కొంత మెత్తగా అవుతోందని పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియా నజమ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన కలెక్టర్ సివిల్ సప్లైస్ డీ.ఎం కు ఫోన్ చేసి పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా పాత బియ్యం నిల్వలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాజా కూరగాయలు వినియోగించాలని, ఈగలు, దోమల బెడద లేకుండా పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రావణ్ కుమార్,ఆర్ ఐ రవి కుమార్ స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### –జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 14 :** తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ను నియమించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం స్థానిక కళాభారతి లో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా నియమించబడిన హెడ్ మాస్టర్స్, టీచర్స్ లకు పోక్సో చట్టం పై ఒక రోజు ఓరియన్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియమించబడిన ప్రొటెక్షన్ ఆఫీసర్ పాఠశాలలో పిల్లల పట్ల ఎటువంటి లైంగిక దాడులకు గురికాకుండా వాటిని ప్రారంభ దశలోనే అణిచివేసే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనీ, వీటిలో భాగంగా జిల్లాలో ప్రతి స్కూల్ నుండి ఒక ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు హెడ్ మాస్టర్ లను ఎంపిక చేసి వారికి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ వీధుల పైన సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ చిల్డ్రన్స్ ఇన్ స్కూల్ కాన్సెప్ట్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మొట్టమొదటగా కామారెడ్డి జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ కి యునిసేఫ్ వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోక్సో చట్టం గురించి ఆ చట్టంలో నిర్దేశితమైన బాధ్యతల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సమర్థవంతంగా పరిష్కరించే పరిజ్ఞానం హెడ్ ఆఫ్ ది ఇన్స్టిట్యూషన్స్ కి ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వివిధ రకాల వేధింపుల గురించి వివరించడం జరిగింది. జిల్లాలో సమర్థవంతమైన పాఠశాలలను తయారు చేసే దిశగా ప్రతి పాఠశాలలో సిబ్బందికి చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. పోక్సో చట్టం పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగిఉండాలన్నై తెలిపారు. సీసీ టీవీ కెమెరాల పనితీరును ,అన్ని ప్రదేశాలలో కవరేజ్ ఉండే విధంగా చర్య తీసుకోవాలని సూచించారు. విద్యార్థిని లకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి వివరించాలని తెలిపారు. వేధింపుల సంఘటనలు జరిగినప్పుడు అట్టి విషయాన్ని రిపోర్ట్ చేసే విధంగా విద్యార్థిని లకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్, వరండాలలో సీసీ టీవీ లను ఏర్పాటుచేయాలని సూచించారు. విద్యార్థిని లను స్వంత పిల్లల్లాగ చూడాలని తెలిపారు. అవగాహన కార్యక్రమాలంలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో ఈ చట్టాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి సుమారు 500 మంది హెడ్ మాస్టర్ లకు, ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సి.డబ్ల్యు,సి. మెంబర్ స్వర్ణలత మాట్లాడుతూ, ఆడపిల్లలు హింసకు గురికాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, యునిసెఫ్ రిసోర్స్ పర్సన్ డేవిడ్ రాజ్, రెసిడెన్షియల్ పాఠశాలల హెడ్ మాస్టర్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పలువురు హెడ్ మాస్టర్స్, ఉపాధ్యాయులకు బ్యాడ్జెస్ లను కలెక్టర్ పంపిణీ చేశారు.

# జయ శారీ రోలింగ్ సేవా కేంద్రానికి వ్యాపార సమర్థత అవార్డు

**రాజంపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన జయ శారీ రోలింగ్ సేవా కేంద్రం నిర్వాహకులు ఉప్పల్వాయి జయ రాజు, వ్యాపార రంగంలో విశేష అభివృద్ధి సాధించి ప్రతిష్ఠాత్మకమైన "వ్యాపార సమర్థత అవార్డు" ను పొందారు. గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణాలకు వ్యాపారాన్ని విస్తరించి, నాణ్యమైన సేవలతో వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొన్నారు. కామారెడ్డి జిల్లా పరిశ్రమల శాఖ ప్రధాన అధికారి, జిల్లా పరిశ్రమల కేంద్రం బృందం సహకారంతో ఇంటి వద్దకే సరఫరా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.

హైదరాబాద్‌లో ఘన సన్మానం... హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అవార్డు ప్రదాన కార్యక్రమంలో, హైబిజ్ వార్తా సంస్థ నిర్వాహకుడు రాజ్ గోపాల్ ఆధ్వర్యంలో, రాష్ట్ర సమాచార సాంకేతిక శాఖ




మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనసభ్యుడు అరికేపూడి గాంధీ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును దక్కించుకున్న ఏకైక సంస్థ జయ శారీ రోలింగ్ సేవా కేంద్రం కావడం విశేషం. కృషికి ఫలితమే ఈ గుర్తింపు సేవలో నాణ్యత, వినియోగదారుల సంతృప్తి మా ప్రధాన లక్ష్యం. ఈ అవార్డు మా కృషికి గుర్తింపు లభించినట్లు భావిస్తున్నాం. భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించడానికి ఇది మాకు ఉత్సాహాన్ని ఇస్తోంది, అని నిర్వాహకులు ఉప్పల్వాయి జయ రాజు తెలిపారు. వ్యవసాయ రంగానికి విశిష్ట సేవలుజయ శారీ రోలింగ్ సేవా కేంద్రం, వ్యవసాయ పనులకు అవసరమైన పరికరాలు, ఇనుము రోలింగ్ పనులు వంటి సాంకేతిక సేవలను అందిస్తూ, అనేక మందికి ఉపాధి కల్పిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటునిస్తోంది.

## సొంతగూటికి చేరిన అబ్బోల్ల శ్రీకాంత్.



. కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ యువ నాయకుడు.

**రెంజల్, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు అబ్బోళ్ల శ్రీకాంత్ శుక్రవారం రోజున బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్లోని తన సొంత స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అబ్బోళ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలోని పార్టీ బలోపితానికి అహర్నిశలు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హెూదా నియోజకవర్గ అధ్యక్షులు కార్తిక్ యాదవ్, మండల యూత్ అధ్యక్షులు గైని కిరణ్,సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసిన నోడల్ అధికారి. షేక్ సలాం



**ప్రజా జ్యోతి ప్రతినిధి, ఫిబ్రవరి 14, బీర్కూరు. :** బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న ఇంటర్ ప్రయోగ పరీక్ష ల కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం. సీఎస్ చంద్ర శేఖర్, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని , కాఫీంగ్ లాంటి వాటికి పాల్పడితే డిబార్ చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి తో పాటు ,సిఎస్ లెక్చరర్స్ ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడవ వర్ధంతి.

### –ఎం సి పి ఐ యు రాష్ట్ర నాయకులు జబ్బర్ నాయక్.



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 14. :** ఫిబ్రవరి 14 నుండి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా భూమి ఇండ్లు ఇళ్ల స్థలాలు ప్రభుత్వ విధానాలు మన కర్తవ్యం అనే అంశంపై జరుగు కార్యక్రమాలను కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడో వర్ధంతి సందర్భంగా జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మూడో వర్ధంతి సంబంధించిన కరపత్రలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎం సి పి ఐ యు పోలీస్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అమృతం పొందిన అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ గారు ఒకవైపు ప్రభుత్వ యంత్రాంగం యొక్క తప్పుడు కేసులను నిర్బంధాలను రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఎదురుదాడులను ఎదుర్కొంటూనే అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ రేపు నరసింహ నగర్ ఓగుల ఆదాయ నగర్ షాలినగర్ ముజఫర్ అహ్మద్నగర్ నడిగడ్డ తాండ ఇలా 17 కాలనీలు ఏర్పాటు చేసి మహెూత్తర పోరాటాలు నడపడంలో మడమతిప్పని నాయకుడిగా పేరు పొందాలని అన్నారు కామ్రేడ్ తాండ్ర కుమార్ అడుగుజాడలో ఇప్పటి నాయకత్వం నడిచి పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్ సత్తయ్య రాజమని రాజు కష్టవ్వ తదితరులు పాల్గొన్నారు.

## వాటరింగ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 14.:** కామారెడ్డి మున్సిపల్ పరిధిలో శానిటేషన్, పార్క్ లో నిర్వహణ, వాటరింగ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని పంచముఖి హనుమాన్ కాలనీ లోని పార్క్ ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. తొలుత పార్కు ను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, పట్టణంలో పార్కు లను అభివృద్ధి పరచాలని, పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటుచేయాలని తెలిపారు. పార్క్ లలో మొక్కలు నాటి సంరాక్షించాలని, గతంలో నాటిన మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలని తెలిపారు. పార్కుల అభివృద్ధికి ఆయా వార్డుల్లోని వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ ల సహకారం తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ అధికారులు పార్కుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని, షేడ్ కోసం గ్రీన్ నెట్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ రోజు వారీ నిర్వహించాలని, పట్టణంలో చెత్త కుప్పలు కనబడుతున్నాయని తెలిపారు. పట్టణాన్ని సుందరంగా ఉంచే విధంగా ప్రణాలికలు తయారు చేయాలని అన్నారు. మోడల్ పార్కు లను తయారు చేయాలని, పార్కు ల వద్ద విద్యుత్ బల్బ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణంలో మున్సిపల్ ద్వారా చేపడుతున్న శానిటేషన్ పనులు, వాటరింగ్, పార్కుల అభివృద్ధి పనుల వివరాలు రోజు వారీ సమర్పించాలని తెలిపారు. అనంతరం పార్క్ లో కలెక్టర్ మొక్కను నాటి, నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, ఏఈ శంకర్, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గా ఎర్పుల అశోక్



**జహీరాబాద్, ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ మండల కేంద్ర జహీరాబాద్ మండల పరిధిలోని అల్గోల్ గ్రామ వాసుడైనా ఎర్పుల అశోక్ కు రాష్ట్ర బిజెపి పాదాధికారుల కౌన్సిల్ మెంబెర్ గా ఎన్నిక సందర్భంగా అశోక్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా బిజెపి కోసం కష్ట పడి,నిరంతరం పార్టీ కోసం కష్ట పడ్డ కార్యకర్తలను తగిన గుర్తింపు లభించిందని నాపై నమ్మకంతో పెద్ద బాధ్యతను అప్పగించిన పార్టీ కి అహర్నిశలు కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## శిథిలావస్థలో అంగన్వాడీ కేంద్రం



**జహీరాబాద్, ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరాసంగం అధికారుల నిర్ల క్ష్యం, పట్టింపులేని తనంతో అంగన్వాడీ కేంద్రం శిథిలా వస్థలో కొనసాగుతోం ది. శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలిం చాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినా అవేమీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు .మండల పరిధిలోని చీలమామిడి గ్రామంలో 8 సంవత్సరాలుగా ఇదే భవనంలో అంగన్వాడీ సెం టర్ను కొనసాగిస్తున్నారు. ఇటీవల నారాయణ ఖేడ్ ఆంగన్వాడీ భవనంలో పెచ్చులూడి పలు వురు చిన్నారులకు గాయా లయ్యాయి. ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించినా... చర్యలు తీసుకోవ డంలో విఫలం అవుతున్నారు. ప్రమా చాలు జరగక ముందే అధికారులు చర్యలు తీసుకొని సురక్షిత భవనాలకు తరలించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కేసులను సత్వరమే పరిష్కరించాలి.



మెదక్ డిఎస్పి డి ప్రసన్నకుమార్.....

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** కేసులను సత్వరమే పరిష్కరించాలని మెదక్ జిల్లా డిఎస్పి ప్రసన్నకుమార్ ఆదేశించారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించి సిబ్బందితో మాట్లాడి కేసుల వివరాలు తెలుసుకున్నాడు.. పెండింగ్ కేసులను సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.. పెద్ద శంకరంపేట మండల వ్యాప్తంగా కేసుల వివరాలపై పలు రికార్డులను పరిశీలించి ఆరా తీశారు.. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సిబ్బంది కి సూచించారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## బిజెపితోనే దేశ అభివృద్ధి

బిజెపి సీనియర్ నాయకులు అరుణ్ రాజ్ శేరికార్



**నారాయణఖేడ్:** దేశానికి సుస్థిర పరిపాలన అందించాలంటే కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమని బిజెపి సీనియర్ నేత అరుణ్ రాజ్ శేరికార్ అన్నారు. శుక్రవారం సిర్గాపూర్ మండలం లోని ఉజ్జంపాడ్ గ్రామం లో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులు మోదీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరు చూసి ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ , మండల అధ్యక్షులు దశరథ్ , పట్టణ అధ్యక్షులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ జడ్పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం



**సిర్గాపూర్ ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి) :**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల(జడ్పి. హెచ్.ఎస్)లో శుక్రవారం నాడు స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులగా పాత్రలు పోషించి ఉపాధ్యాయ దినోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉపాధ్యాయుల మాదిరిగానే విద్యార్థులకు వివిధ సబ్జెక్ట్స్ బోధించి పంతుళ్ళ వారసులం అని నిరూపించారు. స్వయం పాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయురాలిగా బి.స్వాతి, కలెక్టర్ గా ప్రవీణ్ కుమార్ రాథోడ్, ఆర్.జే.డీగా ముత్యపు సాక్షి, డిఈవోగా అవిటి శ్రీలత, డిప్యైఈవోగా హాసిని, ఎంఈవోగా మోహన్ జాదవ్, ఉపాధ్యాయులుగా అశోక్, ప్రేమ దాస్, జ్ఞానేశ్వర్, తానాజి రావ్ , అభిలాష్ , కె. వెంకట్, శిరీష, రసజ్ఞ, సుప్రియ, సంగీత, పీడీలుగా ప్రవల్లిక, విజయ సాగర్, పీఈటీలుగా బి.కుమార్, చింటూ, భానుప్రియ ఉపాధ్యాయ పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబర్చిన చాత్రోపాధ్యాయులకు బహుమతులు ప్రధానంతో చేశారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### హాజరైన శాసనసభ్యులుసంజీవరెడ్డి

**నారాయణఖేడ్:** మున్సిపల్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బంజారా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా శ్రీ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి . అనంతరం ఎమ్మెల్యే సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా అందరికీ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు, మరియు నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించినందుకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదం నియోజకవర్గ



ప్రజల పైన ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు . మన నారాయణఖేడ్ లో బంజారా భవన్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు .ఈ కార్యక్రమంలో పాటు శ్రీ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి, దేవిదాస్



మహారాజు, బంజారా సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహన్, మరియు కారుబారి పూజారులు, ఉద్యోగ సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జహీరాబాద్ ప్రాజెక్ట్ లోని అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్






డిసెంబర్, జనవరి నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి
సీఐటీయూ ఆధ్వర్యంలో ఐసీడి ఎస్ సీడీపీఓ ఆఫీస్ ముందు ధర్నా, వినతి
సోమవారం వరకు వేతనాలు రాకుంటే ఛలో కమిషనరేట్ హైదరాబాద్
సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్

**జహీరాబాద్, ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి న్యూస్ )**ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు డిసెంబర్, జనవరి నెల జీతాలు ఇప్పటి వరకూ రాకపోవడంతో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ పెద్ద ఎత్తున ఇబ్బందులు గురవుతున్నారని, తక్షణమే జీతాలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో సిడిపిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కేవలం జహీరాబాద్ ప్రాజెక్టులో పని చేస్తున్న టీచర్లకు హెల్పర్లకు మాత్రమే బ్యాంకు సమస్య వుందనే కారణంతో వేతనం రావడం లేదని, ఇప్పటివరకు వేతనాలు ఇవ్వక పోవడం సరైన పద్ధతి కాదని తక్షణమే వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని అన్నారు. సోమవారం వరకు వేతనాలపై క్లారిటీ ఇస్తామని సీడీపీఓ చెప్పారు. అప్పటికీ రాకుంటే ఛలో కమిషనరేట్ (హైదరాబాదు) నిర్వహిస్తామని అన్నారు. అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న బలహీన వర్గా లకు చెందిన మహిళలకు కూడా ఈ రకంగా వేతనాలు ఇవ్వక పోవడం సరైన పద్ధతి కాదని, తక్షణమే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అం గన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జహీరాబాద్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాగమణి, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి సహాయ కార్యదర్శి గౌరమ్మ జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి







### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి)** విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థుల సూచించారు. శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని బురుగుపల్లి గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలోని తరగతి గదులను వంటగదిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకు న్నారు. విద్యార్థులకు గణితం, సైన్సు, ఇంగ్లీషు పాఠాలు బోధించి అందులో వారి సందేహాలను నివృత్తి చేశారు.తరగతి గదిలో విద్యార్థులనుఎక్కాలు ,ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించారు. పదో తరగతి విద్యార్థులు రివిజన్ చేశారా అని అడిగారు.పరీక్షలకు వెళ్లేముందు మూడు నాలుగు సార్లు రివిజన్ చేయాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చదువులో వెనక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించా లన్నారు. విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలో (L.S.R.W) నిష్ణాతులు కావాలన్నారు.విద్యార్థులందరూ ఉత్తమ మార్కులతో పాసై పాఠశాలకు తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. సబ్జెక్టులలో ఎలాంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలన్నారు. టీవీ ,ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి పరీక్షల సమయంలో దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్లో విద్యార్థు లందరూ జాయిన్ కావాలని విద్యార్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లల పరీక్షల కాలంలో వారికి సహకరించా లన్నారు. బూరుగుపల్లి పాఠశాలలో విద్యార్థులు ఉత్తమంగాచదువుతున్నారని అభినందించారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

౧– **మెదక్ (ప్రజాజ్యోతి) :** మెదక్,రామాయంపేట మున్సిపాలిటీ మరియు పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి నారు.ఆయా శాఖలకు సంబంధించిన వివిధ దశలలో ఉన్న పనులను వాటి పురోగతిని సమీక్షించి సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ రామాయంపేట కమిషనర్ పంచాయతీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం.



**అల్లాదుర్గం ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం మం డలం కాయిదాం పల్లి గ్రామానికి చెందిన ముసిరి గారి మల్లయ్య సీతానగర్ గ్రామ శివారులో శుక్రవారం అనుమానాస్పదంగా మృతదేహం కనిపించడంతో సీతానగర్ గ్రామస్తులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లయ్యది సాధారణ మృతి కాదని, అతనిని డబ్బులు కోసమే హత్య చేసి సీతానగర్ శివారు వాగు పక్కన పడేసి ఉండవచ్చని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. గురువారం ఉదయం తన ఇంటి నుండి సైకిల్ పై వెళ్లిన మల్లయ్య అల్లాదుర్గం చౌరస్తా సైకిల్ పెట్టి ఆటోలు లో పలు సి సి ఫుటేజి లో రికార్డు అయినట్లు విచారణలో తెలిసింది. . ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు అతని మృతిపై అనుమానంతో క్లూ టీం, జాగిలాల సహాయంతో వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శుక్రవారం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మల్లయ్య మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలపడంతో కొందరిని అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు. మృతి చెందిన కాగితంపల్లి మల్లయ్య ఇతరులకు వడ్డీకి డబ్బులు ఇచ్చేవాడని కొందరు డబ్బులు తీసుకుని మల్లయ్యకు మద్యం తాపి హత్య చేసి సీతానగర్ సమీపంలోని వాగులో మల్లయ్య మృతదేహాన్ని పడవేసినట్టు పలువురు ఆరోపణలు ఉన్నాయి. మల్లయ్య గురువారం నుండి రాత్రి వరకు ఎక్కడెక్కడ తిరిగాడు సిసి పుటేజీలు సేకరించి విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. గురువారం రాత్రి మల్లయ్యను ఆటోలో ముగురు వ్యక్తులు ఆటోలో తీసుకెళ్లినట్లు వారిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేస్తున్నారు. మల్లయ్య మృతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటే మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని కాగితంపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## నిరుపేద వధువు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత



శివ్వంపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14:**నిరుపేద కుటుంబానికి చెందిన వధువు వివాహానికి గాను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి, పుస్తె మెట్టెలు గురువారం నాడు బహుకరించడం జరిగింది.మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన పట్నం లక్ష్మి నర్సింలు,దంపతుల కూతురు దీపిక వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా వధువు దీపిక కుటుంబ సభ్యులు రఘువీరారెడ్డి,కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు పెద్దపులి రవి,చిన్న గొట్టిముక్కుల బూత్ అధ్యక్షులు భూమి రావు,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి14:**శివ్వంపేట మండలం భీమ్లా తండా గ్రామ పంచాయతీ చెందిన గుగులోత్ జంకు,దేవుల కూతురు రాజేశ్వరి, వివాహానికి మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చేన్ననాయక్,మాజీ సర్పంచ్ కాట్రోత్ లక్ష్మణ్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నరేష్ నాయక్,దేవేందర్ నాయక్,సురేష్ నాయక్,సేవాగ్,బాల్య నాయక్ భూగ్య,రాజేందర్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# షబ్ ఎ-బరాత్ అల్లా కృపాను పొందే రాత్రి.

## నరకాగ్ని నుంచి విముక్తి అందించే రాత్రి

**కల్హే ర్. 14. ఫిబ్రవరి.ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజక వర్గం లోని మండల కేంద్రమైన జామే మస్జిద్ కల్హే ర్ షాయిమామ్ మొహమ్మద్ అబ్దుల్లాతీఫ్ మౌలానా మాట్లాడుతూ షాబాన్ మాసంలో, అల్లాహ్ (SWT) ఒక రాత్రి అత్యల్ప స్వర్గానికి దిగి వచ్చి తన విశ్వాసులకు వారి పాపాలకు ఉదారంగా దయ చూపిస్తాడు, వారిని నరకాగ్ని నుండి విముక్తి చేస్తాడు మరియు వారి ప్రార్థనలకు సమాధానం ఇస్తాడు. ఇది ముస్లింలు తమ తప్పులకు పశ్చాత్తాపపడే అద్భుతమైన పవిత్ర రాత్రి, కానీ ఇది రంజాన్ ముందు 'మరచిపోయిన నెల'లో వస్తుంది కాబట్టి, ఈ దైవిక రాత్రి కొన్నిసార్లు . అంతంత మాత్ర తెలిసి తెలియక పవిత్రత గురించి మరిచిపోతున్నట్లు కనిపిస్తుంది షబ్ ఇ-బరాత్ గురించి తెలుసుకోవలసినది చాలా ఉంది . ఈ ఉత్కృష్టమైన సమయం యొక్క ధర్మాన్ని మీ అవగాహనను పెంచుకోవడానికి మరియు హైలైట్ చేయడానికి, షబ్ ఇ-బరాత్ గురించి మీరు తెలుసుకోవలసిన ప్రతిదాన్ని మేము ది విరాత్మక విశ్లేషణ అందిస్తున్నాం

### షబ్-బరాత్ అంటే ఏమిటి ?

షబ్-ఎ-బరాత్ అనేది సృష్టికర్త తన అనుచరుల ప్రార్థనలను విని వారి పాపాలకు దయ ప్రసాదించడానికి అత్యున్నత స్థాయి నుండి అత్యున్నత స్థాయి స్వర్గానికి దిగివచ్చే రాత్రి. దీని కారణంగా, దీనిని క్షమాపణ రాత్రి, స్వేచ్ఛా రాత్రి మరియు ప్రాయశ్చిత్త రాత్రి అని కూడా పిలుస్తారు.

ఈ సమయంలో, అల్లాహ్ (SWT) తన దయతో సమ్మ ఉంటాడు, తనను ప్రార్థించేవారి మరియు క్షమాపణ. పాపాలను క్షమాపణగా వదిలివేస్తాడు. నరకానికి వెళ్లాల్సిన ముస్లిం పశ్చాత్తాపంతో కూడిన షబ్ ఎ-బరాత్ ప్రార్థనలు చేయడం

ఈ సమయంలో, అల్లాహ్ (SWT) తన దయతో సమృద్ధిగా ఉంటాడు, తనను ప్రార్థించేవారి మరియు క్షమాపణ కోరేవారి పాపాలను వదిలివేస్తాడు. నరకానికి వెళ్లాల్సిన ముస్లింలు పశ్చాత్తాపంతో కూడిన షబ్ ఎ-బరాత్ ప్రార్థనలు చేయడం ద్వారా ఈ పరిస్థితి నుండి విముక్తి పొందవచ్చని నమ్ముతారు, దీనిలో వారు అల్లాహ్ (SWT) ను దయ కోసం అడుగుతారు. ఈ రాత్రి మరే ఇతర రాత్రి కంటే ఎక్కువగా, ఆయన గొప్ప దయను చూపించే అవకాశం ఉంది.

"షాబాన్ నెల మధ్య రాత్రి అయినప్పుడు, ఆ రాత్రి ప్రార్థనలో గడపండి మరియు ఆ రోజు ఉపవాసం ఉండండి. ఎందుకంటే అల్లాహ్ ఆ రాత్రి సూర్యాస్తమయం సమయంలో అట్టడుగు స్వర్గానికి దిగి వచ్చి ఇలా అంటాడు: 'నేను అతనిని క్షమించేలా నన్ను క్షమాపణ అడగేవారు ఎవరూ లేరా? నేను అతనికి సహాయం చేయడానికి నన్ను జీవనోపాధి అడగేవారు ఎవరూ లేరా? నేను అతనికి ఉపశమనం కలిగించడానికి ఇబ్బందుల్లో ఉన్నవారు ఎవరూ లేరా?' మరియు తెల్లవారుజాము వరకు అలాగే



ఉంటుంది." [ఇబ్న్ మాజారి

షబ్-ఎ-బరాత్ రోజున కేవలం జీవించి ఉన్నవారికి మాత్రమే కరుణ లభించదు, ఎందుకంటే అల్లాహ్ (SWT) కూడా మరణించిన వారిని క్షమిస్తాడు. షబ్-ఎ-బరాత్ రోజున, ప్రతి ముస్లిం, వారు భూమిపై ఉన్నా లేకపోయినా, అల్లాహ్ (SWT) చేత వారి పశ్చాత్తాపాన్ని అంగీకరించే అవకాశం ఉంది. అందుకే చాలా మంది ముస్లింలు షబ్-ఎ-బరాత్ రోజున మరణించిన వారిని స్మరించుకుంటారు, గత సంవత్సరం మరణించిన వారికి నివాళు లు అర్పించడానికి మరియు వారికి నివాళులు అర్పించడానికి చేతన ప్రయత్నం చేస్తారు.ముస్లింలు పవిత్రమైన షబ్-ఎ-బరాత్ రాత్రి నాడు, అల్లాహ్ (SWT) భూమిపై ఉన్న ప్రతి జీవి యొక్క భవిష్యత్తును వచ్చే ఏడాది నిర్ణయిస్తాడని నమ్ముతారు. ఈ రాత్రి పశ్చాత్తాపపడి ప్రార్థన చేసేవారు రాబోయే సంవత్సరంలో మంచి ఆశీర్వాదాలను పొందవచ్చు.

### షబ్ ఏ బరత్ ఎప్పుడు ?

షబ్-ఎ-బరాత్ అనేది.షాబాన్ అని పిలువబడే సంవత్సరంలోని ఎనిమిదవ నెల 14వ లేదా 15వ రాత్రి వస్తుంది. అయితే ఇది చంద్రుని దర్శనానికి లోబడి ఉంటుంది. సాంప్రదాయకంగా, రాత్రికి పౌర్ణమి ఉంటుంది, కానీ షాబాన్ ప్రారంభాన్ని సూచించే అమావాస్య ఎప్పుడు కనిపిస్తుందో దాని ద్వారా ఖచ్చితమైన తేదీ నిర్దేశించబడుతుంది.

### షబ్-ఇ-బరాత్ పాటించడం

ఇస్లాంలో షబ్-ఎ-బరాత్ పాటించడానికి అనేక మార్గాలు ఉన్నాయి, ఆచారాలు దేశం నుండి దేశానికి మారుతూ ఉంటాయి. దీనిని ఎక్కువగా ఆసియాలోని ముస్లింలు పాటిస్తారు, అయితే మధ్యప్రాచ్యం మరియు దూర ప్రాంతాలలోని కొన్ని ముస్లిం సమాజాలు కూడా పాల్గొంటాయి.

ఈ గౌరవనీయమైన రాత్రిని స్మరించుకునే ప్రధాన మార్గం ముస్లింలు మరణించిన వారి సమాధులను సందర్శించి, వారి ఆత్మల కోసం మరియు పరలోకంలో ప్రాయశ్చిత్తం కోసం ప్రార్థించడం జరుగుతుంది షబ్ ఎ-బరాత్ హదీసు ప్రకారం, ప్రవక్త ముహమ్మద్ (స బరాత్ నాడు మదీనాలోని అల్-బాఖీ స్మశానవాటికకుషబ్ ఎ-బరాత్ హదీసు ప్రకారం, ప్రవక్త ముహమ్మద్ (స) షబ్ ఎ-బరాత్ నాడు మదీనాలోని అల్-బాఖీ స్మశానవాటికకు హాజరయ్యారు. అక్కడ ఉన్నప్పుడు, అక్కడ ఖననం చేయబడిన ముస్లింలందరి ఆత్మల కోసం ఆయన ప్రార్థించారు మరియు ఈ కారణంగానే ముస్లింలు తమ ప్రియమైనవారి సమాధులకు హాజరై ఈ రాత్రి వారి క్షమాపణ మరియు వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తారు.

ఈ పవిత్ర రాత్రిని స్మరించుకోవడానికి మరొక మార్గం ఏమిటంటే, షబ్-ఎ-బరాత్ దువాను పెంచడం, ఈ సమయంలో ముస్లింలు అల్లాహ్ (SWT)ని తమ కోరికలను తీర్చమని మరియు గత సంవత్సరం వారు చేసిన ఏవైనా తప్పులను క్షమించమని అడుగుతారు. అల్లాహ్ (SWT) తమ ప్రార్థనలను వింటారనే ఆశతో చాలా మంది ముస్లింలు రాత్రిపూట వీలైనంత ఎక్కువసేపు ప్రార్థన చేయడానికి మరియు ఖురాన్ పఠించడానికి మేల్కొని ఉంటారు. చాలా మంది ముస్లింలు తమ మరణించిన ప్రియమైనవారి క్షమాపణ మరియు శాంతి కోసం ప్రార్థించడానికి కూడా మసీదుకు వెళతారు.

పొరుగువారు, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు తరచుగా స్వీట్లు మార్చుకుంటారు మరియు పేద ప్రజలకు మంచి పనిగా ఆహారం ఇస్తారు.

షాబాన్ అనేది రంజాన్ కు సిద్ధం కావడానికి మరియు అల్లాహ్ (SWT) కు దగ్గరగా ఉండటానికి ఉపవాసం ఉండాలని సిఫార్సు చేయబడిన నెల. ఉపవాసం ద్వారా మీ మనస్సు, శరీరం మరియు ఆత్మను శుద్ధి చేసుకోవడానికి షబ్ ఎ-బరాత్ సరైన సమయం, మరియు ఈ రాత్రి పెరిగిన ఆధ్యాత్మికతతో కలిపి, ఈ రోజు ఉపవాసం సర్వశక్తిమంతుడి నుండి దయ పొందడంపై మీ దృష్టిని బలోపేతం చేయడానికి మంచిది.

ఈ సమయంలో మీరు ఉపవాసం ఉండలేకపోతే, సోమవారాలు, గురువారాలు లేదా శుక్రవారాలు లేదా నెలలఅవసరంలో ఉన్న అనాథలు ఉన్నవారికి దానధర్మాలు చేయండి

షాబాన్ అనేది రంజాన్ నెల కొరకు కు సిద్ధం కావడానికి మరియు అల్లాహ్ (SWT) కు దగ్గరగా ఉండటానికి ఉపవాసం ఉండాలని సిఫార్సు చేయబడిన నెల. ఉపవాసం ద్వారా మీ మనస్సు, శరీరం మరియు ఆత్మను శుద్ధి చేసుకోవడానికి షబ్ ఎ-బరాత్ సరైన సమయం, మరియు ఈ రాత్రి పెరిగిన ఆధ్యాత్మికతతో కలిపి, ఈ రోజు ఉపవాసం సర్వశక్తిమంతుడి నుండి దయ పొందడంపై మీ దృష్టిని బలోపేతం చేయడానికి మంచిది.

ఈ సమయంలో మీరు ఉపవాసం ఉండలేకపోతే, సోమవారాలు, గురువారాలు లేదా శుక్రవారాలు లేదా నెలలో 13, 14 మరియు 15 తేదీలలో వచ్చే ' రోజులలో' ఉపవాసం చేయవచ్చు.

### షబ్ ఈ-బరాత్ ముబారక్ !

ప్రతి ఒక్కరి తరపున, మీకు షబ్-ఎ-బరాత్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము మరియు రాబోయే సంవత్సరానికి అల్లాహ్ (SWT) మీకు మంచి జరగాలని అల్లా తో ఆశిస్తున్నాము.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరించొద్దు

## -ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి ) :** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం విస్మరించొద్దని,సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయక తప్పదని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులకు గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని,ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటాలు చేయడానికి ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో గానీ,దేశంలో గానీ జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత టీ ఆర్ ఎస్,బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు.



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమ య్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా ఉపాధ్య క్షుడు, వెంకట్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ స్కీంతో పాటు జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకున్న రైల్వే రాయితీ పాస్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం తీసేయడం అన్యాయమని, ఈ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫెడరేషన్ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, కొమ్ము గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిజాస్టర్ రెస్పాన్స్మెంట్ ఫోర్స్ లో శిక్షణ పొందిన అసెజ్ యూనివర్సిటీ వాలంటీర్ స్టూడెంట్స్ గ్రూప్

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి ) :** దేవుని సంఘము విశ్వవిద్యాలయ స్వచ్ఛంద సమూహంఅసెజ్ భూమి కోలుకునే దినము మరియు ప్రపంచ వ్యాప్త కార్యకలాపములు నిర్వహించుటకు నిర్దేశింపబడెను. అందులో భాగంగా హైదరాబాద్, ఫతుల్లగూడ లోని డర్ఫ్ ట్రైనింగ్ సెంటర్లో అసెజ్ అసెజ్ వాలంటీర్ సభ్యులు 50 మందికి పైగా ఒకరోజు శిక్షణ తీసుకోవడం జరిగింది.అదే విధంగా ఈ కార్యక్రమంలో బి . సుదర్శన్ రెడ్డి (అసిస్ట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ) పి . దత్తు(ఫైర్ ఆఫీసర్ ) స్వామి (రెస్క్యూ ఇంచార్జ్ ) పాల్గొని సభ్యులకు శిక్షణ ఇవ్వడం అలాగే అసెజ్ ఇన్చార్జి అయిన పీయూష్ పాల్గొనడం జరిగింది.

ఈ శిక్షణా కార్యక్రమంలో సౌత్ కొరియా నుండి వచ్చిన అసెజ్ య్నొక్క యూనివర్సిటీ స్టూడెంట్స్ పాల్గొన్నారు. అందులో భాగంగా యూ న్ స్.డి.జి. స్ యొక్క ప్రోపోజల్ లెటర్ మీద డర్ఫ్ ఇన్చార్జి సంతకం చేయడం జరిగింది.

**ప్రపంచ వ్యాప్తంగా అసెజ్ య్నొక్క కార్యక్రమాలు:** అసెజ్




అనునది సౌత్ కొరియాలోని మరియు ప్రపంచవ్యాప్తముగా వాతావరణ మార్పునకు స్పందించుట, నేర నివారణ, సమాజ సేవ మరియు విపత్తు సహాయక చర్యలను చురుకుగా చేపట్టుచున్నది. అంతర్జాతీయ సమాజము కూడా సమ్మిళిత మరియు స్థిరమైన సమాజమును గ్రహించుటకు విశ్వవిద్యాలయ విద్యార్థులు యొక్క ప్రయత్న ములను ప్రోత్సహించుటలో కూడా మద్దతిస్తున్నది. అసెజ్ అనునది అంతర్జాతీయ పర్యావరణ బహుమతులుగా లిసెక్రెటరీ-జనరల్ యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ టు కమ్బెట్ డెసెరిఫికేషన్ (యు. ఎన్.సి.సి. డి) బహుమతి, బంగారు పతక యు.ఎస్ అధ్యక్షుని లిస్వచ్ఛంధ సేవ బహుమతి గ్రీన్ యాపిల్ బహుమతి మరియు గ్రీన్ వర్ల్డ్ బహుమతి, లాంటి మొదలగు అంతర్జాతీయ అవార్డుల ను పొందుకోవడం జరిగింది.అసెజ్ యొక్క పునాదియైన దేవుని సంఘము ప్రపంచవ్యాప్తముగా 175 దేశములలో ఉన్న అంతర్జాతీయ సంఘము, మరియు ఈ సంవత్సరము దాని 60వ వార్షికోత్సవమును నమోదు చేసెను.

## న్యాయవాదులు కోర్ట్ విధులు బహిష్కరణ..



**కల్హే ర్ 14. ఫిబ్రవరి ప్రజా జ్యోతి.....** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ న్యాయవాదులు విధులను బహిష్కరిస్తూ జరిగిన సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్య తీసుకోవాలని హెచ్చరిస్తూ పూర్వజిల్లా అయినా రంగారెడ్డి జిల్లా కోర్టులో అడిషనల్ జడ్జిపై జీవిత ఖైదు పడిన నిందితుడు చెప్పు విసిరిన సంఘటన ఖండిస్తూ నారాయణఖేడ్ పట్టణంలో న్యాయవాదులు శుక్రవారం నిరసన ప్రదర్శించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, న్యాయవాదులు భోజిరెడ్డి, సాయిలు, భువనేశ్వరి, సంగమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. న్యావాదులు మాట్లాడుతూ.. జడ్జిపై దాడికి దిగిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



### డి.ఎస్.పి పుష్పంన్ కుమార్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఎల్బీనగర్ లోని జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పా టు చేశారు.విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి డి.ఎస్.పి పుష్పంన్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు పిల్లలు బాగా చదువుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.విద్యార్థులు బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఐ రామ్ నాయక్ ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు అరుణ్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

## " శ్రీ వారహి టైలర్స్ షాప్ " ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి ):** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఓల్డ్ విలేజ్ లో తాతాజీ % సాయి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన " శ్రీ వారహి టైలర్స్ షాప్ " ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 8వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల మధుసూదన్ కలిసి ప్రారంభించారు.అనంతరం శ్రీ వారహి టైలర్స్ యజమానులు ముఖ్య అతిధులను శాలువాతో సత్కరించారు

## ప్రేమికుల దినోత్సవం రోజే మా పెళ్ళి రోజు



**మల్లంపేట్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని తపాల్ పూర్ గ్రామానికి చెందిన యస్.నరేష్ (క్యాస్ట్ ఎస్సీ)ఆటో నడుపుతూ జీవనం గడిపే వారు.ఇదే గ్రామానికి చెందిన విజ్ఞేశ్వరి (క్యాస్ట్ బిసి) టెన్త్ క్లాస్ చదివేటప్పుడు పరిచయం ఏర్పడి,రెండు మనసుల కలయిక ఒక్కటై లవ్ గా మారింది.కొన్ని రోజులైన తర్వాత హైదరాబాద్ కు వచ్చి కార్ డ్రైవర్ గా ప్రైవేట్ జాబ్ చేస్తూ ఉండేవారు.ప్రేమికుల దినోత్సవం రోజు అయిన తేది: 14.02.2020 రోజున లింగంపల్లి లో గల ఆర్య సమాజ్ లో ఫ్రెండ్స్ అయిన నరసింహాచారి,వరలక్ష్మి,ఎర్ర రాజేష్,గోపీకృష్ణ,శాలిని,సురేష్ ఆధ్వర్యం లో పెళ్లి జరిపించారు.ప్రస్తుతం దుండిగల్ మున్సిపాలిటీ పరిదిలో గల మల్లంపేట్ లో నివాసం ఉంటున్నారు.వీరిని ప్రజా జ్యోతి ప్రతినిధి మీ ప్రేమ వివాహం ఎలా ఉంది అని అడిగితే ప్రేమించుకోవడం ముఖ్యం కాదు, ఒకరినొకరు అర్థం చేసుకొని,కష్ట సుఖాల్లో జీవితాంతం కలిసి ఉండడం ముఖ్యం అని,ఇదే నిజమైన ప్రేమ అని అన్నారు.మాకు ఇద్దరు పిల్లలు ఒక అమ్మాయి,ఒక అబ్బాయి అన్నారు. మా పెళ్లి అయి 5 సంవత్సరాలు అయింది.ఎంతో అన్యోన్యంగా ఉన్నాం అని అన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డ ఎలక్ట్రికల్ ఏడిఈ సతీష్ కుమార్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి విద్యుత్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించారు. 75 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన ఏ డి ఈ సతీష్ కుమార్. ట్రాన్స్ ఫార్మర్ మంజూరు కోసం ఏడిఈ సతీష్ కుమార్ 75 వేల రూపాయలు డిమాండ్ చేయగా వినియోగదారుల నుండి ముందే 25 వేల రూపాయలు తీసుకున్నారు. శుక్రవారం రోజు మరో 50 వేల రూపాయలు తీసుకుంటున్న ఏడిఈ సతీష్ కుమార్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసుకునే దర్యాప్తు చేస్తున్నారు.

## పాత్రికేయుడు రాధాకృష్ణ ను పరామర్శించిన ఐఎంఏ డాక్టర్ల బృందం....



**జమ్మికుంట, ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి ):**నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్ సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ మాతృమూర్తి అయిత రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ కే సురంజన్, జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి ఐఎంఏ డాక్టర్ల బృందం వెళ్లి రాధాకృష్ణ మాతృమూర్తి చిత్రపటానికి ఘన నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆమె మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని భగవంతుడు కుటుంబానికి అండగా ఉండాలని, ఎక్కడున్నా ఆమె ఆత్మకి శాంతి చేకూరాలని కోరారు... ఈ కార్యక్రమంలో అయిత వేణుగోపాల్ విలాసాగర్ గ్రామం మాజీ ఉపసర్పంచ్ అశోక్ కుమార్ గౌడ్, గణేష్ తదితరులు ఉన్నారు..

## రామగుండం కార్పొరేషన్ లో పర్యటించిన కమిషనర్



**గోదావరిఖని , ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):** రామగుండం కార్పొరేషన్ కమిషనర్,పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు )జె.అరుణ శ్రీ శుక్రవారం నగరంలోని వివిధ డివిజన్ లలో పర్యటించారు.పారిశుద్ధ్య నిర్వహణ తీరు,వివిధ సమస్యలను పరిశీలించి అధికారులకు పలు సలహాలు,సూచనలు అందచేశారు.అంతకుముందు పి కె రామయ్య కాలనీ లోని ఎం పి పి ఎస్ పాఠశాలను సందర్శించారు.విద్యార్థుల సౌకర్యార్థం ఎన్ టి పి సి సంస్థ ఆధ్వర్యంలో డైనింగ్ హాల్ నిర్మించినప్పటికీ ఇంకా ప్రారంభించ లేదని ఉపాధ్యాయులు,విద్యార్థులు దృష్టికి తీసురావడంతో సంబంధిత ఎన్ టి పి సి అధికారులతో ఫోన్ లో సంప్రదించి వెంటనే ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లోతట్టు ప్రాంతాన్ని ఫ్లైయాష్ తో నింపి చదును చేయించాలని ఎన్ టి పి సి అధికారులకు సూచించారు.అనంతరం మార్కండేయ కాలనీ లో నాలా ఆక్రమణకు గురయిన ప్రాంతాన్ని పరిశీలించారు.యుద్ధ ప్రాతిపదికన నాలా ఆక్రమణ లను తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు.వీధి వ్యాపారుల సౌకర్యార్థం వెండిగ్ జోన్స్ ఏర్పాటు చేసి కియోస్క్ లు నిర్మించడానికి సప్తగిరి కాలనీ,గోదావరిఖని బస్ స్టాండ్ ప్రాంతాల్లో సానుకూల ప్రదేశాలను పరిశీలించారు.

## సగర శంఖారావాన్ని విజయవంతం చేయాలి

**– సగర సంఘం రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్**



**హుజురాబాద్, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి :** ఈనెల 16న నాగూర్ కర్నూల్ లో జరిగే సగర శంఖారావాన్ని విజయవంతం చేయా లని ఆ సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ సగర పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సగర కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. సగర కులస్తులను బిసి- డిలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సగర ఫెడరేషన్ ను కార్పొరేషన్ గా ఏర్పాటుచేసి సగర కులస్తుల సంక్షేమం కోసం పాటుపడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 59 సవరించి రిజర్వేషన్లను పెంచాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సగర కులస్తులకు అత్యధిక సీట్లు కేటాయించాలని అన్నారు. కార్మిక సంక్షేమ మండల చైర్మన్ గా సగర కులస్తులను నియమించాలని కోరారు. బీసీల పట్ల శాపంగా మారిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సవరించాలనీ ఆయన అన్నారు. సగర శంఖారావం కార్యక్రమానికి సగర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తాగునీటి సమస్య లేకుండా చూడాలి



**సింగరేణి అర్జీవన్ జిఎం లలిత్ కుమార్**

**గోదావరిఖని , ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి) :** రాన్న వేసవి దృష్ట్యా సింగరేణి కార్మిక కుటుంబాలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.శుక్రవారం ఆయన సంబంధిత అధికారులతో కలిసి మూసివేసిన మేడిపల్లి ఉపరితల గనినీ సందర్శించారు.ఈ సందర్భంగా క్వారీలో స్టోర్ అయిన నీటిని పరిశీలించారు.నీటిని కాలనీలకు సరఫరా చేయుటకు అవసరమైన ప్రణాళికలు పరిశీలించారు.త్వరలో క్వారీలోని నీటిని కాలనీలకు సరఫరా చేసేందుకు కావలసిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్,ఎస్సి సివిల్ వర ప్రసాద్,మేనేజర్ మల్లిఖార్జున్ యాదవ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల కు స్కాలర్షిప్ లు అందించడం లో విఫలం

**బిఆర్ ఎస్వీ నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్**



**జమ్మికుంట, ఫిబ్రవరి 14, ( ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బి ఆర్ ఎస్వి రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సంవత్సరం ముగిస్తున్న ఇప్పటివరకు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో పూర్తిస్థాయిలో విఫ్లమైందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు విద్యారంగాన్ని అన్ని రంగాల కంటే మెరుగ్గా ఉంచుతామని చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో విద్యార్థులను పట్టించుకోలేని పరిస్థితిలో ఉందని పేర్కొన్నారు.. రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టే లక్షల బడ్జెట్లో కేవలం రెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే అయితాయని వాటిని కూడా విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వానికి పేద విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో తెలుస్తుందన్నారు . ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వలన ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొచ్చి ఫీజులు చెల్లించాలని లేకపోతే హాల్ టికెట్లు ఇవ్వమని బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ఒకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు కాలేజీలు మూసివేసే ధోరణిలో ఉన్నాయని దీనివలన పేద విద్యార్థులకు విద్య దూరమయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.. ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతూ గ్రామీణ ప్రాంత కాలేజీలు మూతపడే దిశగా మారాయని రాష్ట్రంలో విద్యారంగాన్ని భ్రష్టు పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని దీనికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని రాష్ట్రంలో అతిపెద్ద వ్యవస్థ విద్యావ్యవస్థ అని అలాంటి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని లేనియెడల బిఆర్ ఎస్వీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అనిల్, రాకేష్, శ్రీ శశాంత్ పాల్గొన్నారు..

# ఖనిలో బిసి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

**42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి**

**ప్రత్యేక ఓబిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని తీర్మాణం**



**గోదావరిఖని , ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి) :** రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశానికి కుమ్మరి సంఘం నాయకులు ఇజ్జగిరి భూమయ్య,మేదరి సంఘం నాయకులు రెడ్డి భాస్కర్ పిల్లి రమేష్,రజక సంఘం నాయకులు కనకరాజు,ముదిరాజ్ సంఘం నాయకులు సదానందం ప్రశాంత్, పద్మశాలి సంఘం నాయకులు గుడెల్లి రాంచెందర్,అరే కటిక కిరన్ జీ,క్రిస్టియన్ నాయకులు దివాకర్,గౌడ సంఘం నాయకులు మహేందర్,కుర్మ సంఘం నాయకులు సారన్న,కోమురయ్య,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మందల వెంకటేష్,పోశం,పెరుక సంఘం నాయకులు దండె మల్లేష్,విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు ఏలేశ్వరం వెంకటేష్,రాజన్నల సంఘ నాయకులు జక్కుల తిరుపతి,గాండ్ల సంఘ నాయకులు ఉమాశంకర్ హాజరై ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేపై చర్చించారు.అనంతరం పలు తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బిసిలను అనగదొక్కేందుకే కులగణన పేరుతో సర్వే చేపట్టిందని, ఈ సర్వేలో 5న్నరశాతం బిసిల జనాభా ను తగ్గించి 22లక్షల మంది లేనట్టుగా చూపెడుతుందని ఆక్షేపించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వ కులగణన అంతా తప్పుల తడకని అని మండిపడ్డారు. బిసిలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని మాజీ ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కాంగ్రెస్ పాలనలో బిసిలకు అన్యాయం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బిసిలను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పని చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన పై బిసిలను వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం మళ్లి కుల గణన చేపట్టనుందన్నారు. బి.సిలకు 42 శాతం విద్య ఉద్యోగ రాజకీయాల్లో అమలు చేయాలని,బ్యాంకు లోన్లు సబ్సిడీ లు అధాయపన్ను మినహాయింపు చేయాలని,కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక ఓ బి సి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని, కార్యనిర్వాహక, న్యాయ శాఖల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని,రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు గోపు అయులయ్య యాదవ్ రాజయ్య ,బోడ్డుపల్లి శ్రీనివాస్,అచ్చే వేణు,నూతి తిరుపతి,ఎన్.మారుతి,సట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ పట్టభద్రులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది..

**నిరుద్యోగ భృతే ఇవ్వనోళ్లు పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తారా...?**

**గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి...**

**బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు...**



**చిగురుమామిడి ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):** :నిరుద్యోగ పట్టభద్రులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, నిరుద్యోగ భృతి ఇవ్వనులు పట్టబదుల సమస్యలు పరిష్కరిస్తారా అని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు ప్రశ్నించారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.పట్టభద్రులు,ఉపాధ్యాయుల ఎన్నికల సన్నాహక సమావేశంలో బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ ప్రతి నెల నిరుద్యోగ భృతి కింద రూ.4వేలు ఇస్తామని నిరుద్యోగుల ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని,బిజెపి పట్టభద్రుల,టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి,మల్కకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించడానికి బిజెపి శ్రేణులు కృషి చేయాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు.ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పట్టభద్రులను,ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యల మురళీ మనోహర్, గునుకుల మధుసూదన్ రెడ్డి,బుధర్థి మహేందర్,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షు లు గర్ధసు సతీష్,మండల ఉపాధ్యక్షులు కంది శంకర్ పటేల్,గందే చిరంజీవి,పడాల శ్రీనివాస్,నక్క రాజేందర్,సంధవెన బాలయ్య,శ్యమకూర శేఖర్ రెడ్డి, దొంత కర్ణకర్,పేసరి హరీష్,సాగర్ రెడ్డి,నదిగొట్టు కిరణ్,ఆకుల అజయ్,బుర్ర సతీష్,బొల్లి సాయి, పొన్నం శ్రీకాంత్,ఆరేళ్ల శ్రీనివాస్, కనవేని రజినీకాంత్,పైడిపల్లి తిరుపతి,పెంటం కళ్యాణ్,యామ రాము,ఈశ్వంపాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికులకు మంథని ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం..

**కాటమయ్య రక్షణ కవాచ్ కిట్టు ను ఉపయోగిస్తే కల్లు గీత కార్మికులకు రక్షణగా ఉంటుంది..**



**ముత్తారం జనవరి ,14 (ప్రజా జ్యోతి):** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్-మంథని మరియు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అడవి శ్రీరాంపూర్ ఎల్లమ్మ గుడి దగ్గర అడవి శ్రీరాంపూరు, ఓడేడు గ్రామాల గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కవచ్ కిట్టు యొక్క ఉపయోగాలపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. కాటమయ్య రక్షణ కవచ్ కిట్టును ఉపయోగించి గీత వృత్తిలో ఉన్నటువంటి గౌడస్తులకు నిత్యం వృత్తిలో పనిచేస్తూన్న వారు తగు నియమ నిబంధనలు పాటిస్తూ వృత్తిలో భాగంగా తగు జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. తాడిచెట్టు పైనుండి పడి శాశ్వత అంగవైకల్యం మరియు మరణించడం లాంటి ప్రమాదాలు జరగకుండా కాటమయ్య రక్షణ కవచ్ ఉపయోగించలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై స్ ఐ సాయికుమార్ రఘురాం, రాజ్ కుమార్, శ్రీనివాస్ మరియు గౌడ కులస్తులు పాల్గొన్నారు..

## ఇల్లందకుంట దేవస్థానం లో టెండర్ బహిరంగ వేలము



**జమ్మికుంట, ఫిబ్రవరి14, ( ప్రజా జ్యోతి ):** ఇల్లంద కుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన ఆవరణలో 18 ఫిబ్రవరి 2025 ఉదయం 11:00 గంటలకు కొబ్బరికాయల, పూజ సామగ్రి అమ్మకానికి, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునుటకు టెండర్ బహిరంగ వేలము ప్రకటన నిర్వహించబడునని ఆలయ నిర్వహణ అధికారి కె సుధాకర్ ప్రకటన లో తెలిపారు. కొబ్బరికాయల, పూజ సామగ్రి అమ్మకానికి షెడ్యూల్ ధర 600 తో పాటు దరవత్ సొమ్ము 2లక్షలు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునుటకు షెడ్యూల్ ధర 300 తో పాటు దరవత్ సొమ్ము 1లక్ష రూపాయలను ఏదైనా జాతీయ బ్యాంక్ లో కార్యనిర్వహణాధికారి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పేరుమీద డిడి రూపంలో తీసి ఫిబ్రవరి18న టెండర్ బాక్స్ లో వేయాలని తెలిపారు.. టెండర్ పొందిన వారు 1 మార్చి 2025 నుండి 28ఫిబ్రవరి 2026 వరకు సంవత్సర కాలం టెండర్ ఉంటుందని అన్నారు...

## బాధిత జర్నలిస్టు రాజశేఖర్ కు పరామర్శ

**10 వేలు సహాయం చేసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**జమ్మికుంట, ఫిబ్రవరి14, ( ప్రజాజ్యోతి ):** పెద్దపల్లి జిల్లాలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకుడు, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటి సభ్యుడు బందెల రాజశేఖర్ ను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర నాయకులు పరామర్శించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు తదితరులు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండంలోని ఆయన స్వగ్రామం చిన్న రాతుపల్లికి వెళ్ళి రాజశేఖర్ ను పరామర్శించారు. చేసి కుడి కాలును 70 శాతం తొలగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 15 సంవత్స రాలకు పైగా ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రికల్లో పూర్తికాలం రిపోర్టర్ గా పని చేసిన బందెల రాజశేఖర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలును కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న రాజశేఖర్ ప్రస్తుతం పని చేయలేని స్థితిలో ఉన్నాడని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఆర్థికంగా ఆదుకోవాలని సోమయ్య కోరారు. పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, కరీంనగర్ జిల్లా నాయకులు కలిసి ఇచ్చిన పదివేల రూపాయలను రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య బాధిత జర్నలిస్టు రాజశేఖర్ కు అందజేశారు...

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీ



**రామగిరి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :** రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీ నగర్ లో గల అల్వాల రాజయ్య పుష్పలత లా కుమార్తె వర్ష నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం శుక్రవారం జరుగగా రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు దంపతులతో పాటు మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, కాలనీ నాయకులు సూత్రం శ్రీధర్, తాటికొండ మొగిలి, లక్ష్మరెడ్డి, వాచ్ రాఘ, సూత్రం నరేష్, మహ్మమ్మద్ హైమద్, పూల లింగయ్య, సోమయ్య, సాయి క్రిష్ణ, దాసరి సరేందర్ లు పాల్గొన్నారు.

## నూతన తాహసీల్దార్ ను సన్మానించిన రత్నాపూర్ గ్రామస్తులు



**రామగిరి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :**రామగిరి తహసీల్దార్ పి. సుమన్ ను శుక్రవారం రత్నాపూర్ గ్రామస్తులు సన్మానించారు. ఆయన ఇటీవల ముత్తారం మండలం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్,మండల బిజెపీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బొంగురాల రవి, గెల్లుచేమంతి కృష్ణ, రైతు నాయకులు బర్ల వెంకన్న, భద్రపు కృష్ణమూర్తి,కొప్పుల రవీందర్ రావు, మండల శంకర్, దాసరి మల్లన్న, జక్కుల సది, సాగర్ల తిరుపతి, మండలి శీను, ఎరుకలి బక్కయ్య,మెడగొండ మధుకర్,ఖండే కొమురయ్య, ఖండే ఓదేలు, తోగరుశ్రీహరి స్వామి,శ్రీనివాస్,జక్కుల శివ, నార్ల వినోద్,బెజ్జల చిన్న రమేష్,కొవ్వూరి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్

**చొప్పదండి ,ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా చొప్పదండిలో కాంగ్రెస్ నాయకులు పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రముఖ విద్యావేత్త, ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్య, ముద్దం తిరుపతి, మావురం రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం.

## వేమన శతక పద్య గళార్చన

**సత్తుపల్లి ఫిబ్రవరి14 ప్రజా జ్యోతి. :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్నిపురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో వేమన శతక పద్య గళార్చన ముందస్తు కార్యక్రమం ను నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బి.మధుసూదన రాజు ,పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు.పద్య గళార్చన వివరాలతో కూడిన కరపత్రాన్ని శుక్రవారం ఆషా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు,కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు.తెలుగు ప్రజలకు విలువైన కానుకగా శతకాన్ని రచించిన,ప్రజాకవి వేమనకు,ఆ శతకాన్ని సమాజం గుర్తించేలా వెలుగులోకి తెచ్చిన



చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ లకు నివాళి ఘటిస్తూ,శతక పద్య గళార్చన విద్యార్థులచే నిర్వహించినారు. షుమారు 200 మంది విద్యార్థులు వేమన శతకాన్ని కంఠస్థం చేసి అందరూ ఒకేసారి సామూహిక పద్య పఠనం చేశారు.ఈ నెల 17న పద్య గళార్చన వచ్చే సోమవారం ఉదయం 10 గంటలకు సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఈ కార్యక్రమం ప్రారంభ మవుతుందని తెలిపారు.గార్లపాటి పాపాచలం,బొల్లేపల్లి సత్యనారాయణ రాజు స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఆషా స్వచ్ఛంద సంస్థ, లైవ్ స్వచ్ఛంద సేవా సంస్థ, సృజన సాహితీ సమాఖ్య,మండల విద్యాశాఖల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుళ్ళ నరసింహారావు, కమాల్ పాషా, మట్టా చెన్నారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సైలో బంకర్ ను తీసివేయండి కిష్టారం గ్రామస్తులను కాపాడండి.

## రిలే నిరాహార దీక్షలో అర్ధనగ్న ప్రదర్శన.

**సత్తుపల్లి ఫిబ్రవరి14 ప్రజా జ్యోతి. :** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో సింగరేణి పుణ్యమా అంటూ కొత్త కొత్త, వింత వింత,రోగాలతో జనం అల్లాడిపోతుంటే గత నాలుగు సంవత్సరాల క్రితం అంబేద్కర్ కాలనీ అతి సమీపంలో సైలో బంకర్ ను ఏర్పాటు చేశారు. ఈ బంకర్ వల్ల రైల్వే వ్యగన్ లో బొగ్గు నింపే క్రమంలో విపరీతమైన డస్ట్ రావడంతోటి గ్రామస్తులంతా ఆవేదన చెందుతున్నారు. గత నాలుగు రోజుల నుండి రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎవరూపట్టించుకోకపోవడంతో శుక్రవారం సుమారు 500 మంది గ్రామస్తులు, మహిళలు,పిల్లలు అందరితో కలిసి రోడ్డుపై ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైలో బంగారం ఏర్పాటు చేసిన నాటి నుండి ఊపిరితిత్తులు పాడవటం,శ్వాసకోశ వ్యాధులు రావడం,కంటి చూపు కోల్పోవడం,కిడ్నీలు పాడవట%శీ% వంటివి జరుగుతున్నాయని, అనేకమంది ఆసుపత్రిపాలై చనిపోతున్నారని ఆవేదన చెందుతున్నారు. సింగరేణి రావటం వలన ఎంతో ఉపయోగం ఉంటుందని, నమ్ముకున్న జీవనాన్ని ఇచ్చే భూములను త్యాగం చేసి సింగరేణి ఏర్పాటు చేపిస్తే చివరికి భూములు ఇచ్చినవారిని





చంపేయటం ఎంత సమంజసం అని వాపోతున్నారు. సింగరేణి కాలుష్యంతో తట్టుకోలేక ఉన్న పరిస్థితులలో సైలోబంకర వల్ల ఇంకా ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని సైలో బంగారం తీసివేసి కిష్టారం గ్రామస్తుల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఈ ధర్నా చేయటం వలన విపరీతమైన ట్రాఫిక్ ఆగిపోవడంతో సంఘటన స్థలానికి పట్టణ సీఐ టీ కిరణ్ చేరుకొని దీక్ష చేసే వారికి సర్ది చెప్పి దీక్షలు విరమింప చేశారు. అనంతరం ట్రాఫిక్ క్లియర్ చేసి రాకపో



కలకు అంతరాయం లేకుండా చూశారు. ఈ దీక్షలో పాల్గొన్నవారు మారోజు నాగేశ్వరరావు,పాలకుర్తి నాగేశ్వరరావు, కడారి మదీనా, పాలకుర్తి నాగేశ్వరావు, మరోజు శ్రీనివాసరావు,నక్కా వెంకటేశ్వర్లు, పాలకుర్తి మాధవరావు,నక్క సుందరం నక్క రాంబాబు,మారోజు రమేష్,పాలకుర్తి మణిబాబు పిల్లి ముత్తయ్య,రామాల నాగమణ ి,వాడపల్లి నాగమణి, మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలి**

**వ్యాపారవేత్త ఆలోచనా ధోరణి మహిళలు అలవర్చుకోవాలి**

**గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజకవర్గాల గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి చిన్న తరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడా ఎదిగేందుకు నమ్మకం ముందు తరాలకు వస్తుందని అన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రారంభంలో మనకు వంద రకాల సందేహాలు, భయాలు ఉంటాయని వీటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. వ్యాపారాలు ఒకే రోజు విజయవంతం కావని, వ్యాపారాలు నడపడంలో నేర్పు,





ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఏ వస్తువు అధికంగా వ్యాపారం అవుతుంది, ప్రస్తుతం ఉన్న మార్కెట్ పరిధిలో వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలి, మన లాభం మార్జిన్ ఎంత ఉంటుంది వంటివి ఆలోచించి అడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో కష్టమర్ల ఆలోచనా సరళిని పరిశీలించి మన వ్యాపారాలు ఉండాలని అన్నారు. ఏ వస్తువుల విక్రయం వల్ల మనకు అధిక లాభం, వ్యాపారం అవుతుందో గమనించి జాగ్రత్తగా చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే ఆలోచన ఉండవద్దని అన్నారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక ఉదాహరణలు మన ముందు ఉన్నాయని అన్నారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప దేశాలలో మన భారతదేశం ఒకటని, ఇందులో మతాలు, కులాలకు అతీతంగా మహిళలు కొంతమేర వెనుకబడి ఉన్నారని, సమాజంలో 50 శాతం ఉన్న జానాభా వర్క్ ఫోర్స్ లో రాణించకపోతే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మహిళలు సరైన అవకాశాలు లేక వెనకబడి ఉన్నారని, వారికి అవకాశాలు వస్తే అద్భుతంగా రాణించే క్షమత వారికి ఉందని అన్నారు. ఒక మహిళ అభివృద్ధి చెందితే కుటుం బం మొత్తం అభివృద్ధి చెందినట్లు అవుతుందని, ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీ ధైర్యానికి, మీకు, మేము అండగా ఉంటూ, మీకు కావల్సి న సహకారం అందిస్తామని అన్నారు.అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏ.ఎల్.ఈ.ఏ.పి) స్కిల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ,లి మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకొని పైకి ఎదగాలని అన్నారు. తల్లిగా పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతారో, అదే రీతిలో మన వ్యాపారాలను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించి దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం గ్రామీణ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, ఏ.ఎల్.ఈ.ఏ.పి. విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐ.ఓ.ఎల్. ట్రైనర్ శివ నారాయణ, సి.హెచ్. రవీందర్, హైదరాబాద్ సేర్ఫ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించాలి**

**కలెక్టరేట్లో నూతన చాంబర్ లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సమర్థవంతంగా విధుల నిర్వహణ చేస్తూ, నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆరు రెవిన్యూ విభాగ పర్యవేక్షకుల కోసం ఏర్పాటు చేసిన నూతన ఛాంబర్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కలెక్టరేట్ కు ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వస్తారని, వారి పట్ల చిత్తశుద్ధితో పని చేస్తూ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని, అధికారులు బాధ్యతాయుతంగా, జవాబుదారిత నంతో పని చేయాలని అన్నారు. ఒక దరఖాస్తు పరిష్కారం మన చేతిలో లేని పక్షంలో ఆ సమస్యకు ఎలా పరిష్కారం దొరుకుతుందో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఉద్యోగస్తులకు జిల్లా కలెక్టరేట్ లో అవసరమైన వసతులు ఒక్కొక్కటిగా కల్పించడం జరుగుతుందని అన్నారు. డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ స్టాఫ్ లోని 6 విభాగాల కోసం ఏర్పాటు చేసిన నూతన చాంబర్ లను సద్వినియోగం చేసుకుంటూ ఫైల్స్ క్లీన్ గా సెట్ అప్ చేసుకోవాలని అన్నారు.





ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులను నిర్వహించాలని, అనవసరంగా ఒత్తిడికి గురవుతే మన పని తీరుపై ప్రభావం పడుతుందని, ఒత్తిడి లేకుండా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. ఎన్. అరుణ, వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో వరుసగా విద్యార్థినుల పోస్ట్ కార్డ్ ఉద్యమం-స్కూటీ హామీ అమలు చేయాలని డిమాండ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లాలో కాలేజ్ విద్యార్థినులు స్కూటీ గ్యారంటీ అమలు చేయాలని నిరసన తెలుపుతున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీల్లో భాగంగా, 18 ఏళ్లు పైబడిన అమ్మాయిలకు ఉచిత స్కూటీ అందిస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు అమలు చేయకపోవడంతో విద్యార్థినులు నిరసన బాట పట్టారు.ఇప్పటికే కొన్నిరోజులుగా పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని కొనసాగిస్తున్న విద్యార్థినులు, శుక్రవారం కూడా ఖమ్మంలోని పలు కాలేజీల వద్ద పోస్ట్ కార్డులు రాస్తూ ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. స్కూటీ హామీని నెరవేర్చే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం తమ హామీ అమలు చేయకపోతే నిరసనలను మరింత ఉద్ధృతం చేస్తామని విద్యార్థినులు హెచ్చరిస్తున్నారు.

## బూదాల మనోజ్ పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసిన పోలీసులు: వైరా ఏసీపీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బూదాల మనోజ్ పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసి విచారిస్తునట్లు వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు.నాగులవంచలోని పెట్రోల్ బంక్ లో జరిగిన ఘర్షణకు సంబంధించిన కేసు విచారణలో భాగంగా ఫిబ్రవరి 11 న చింతకాని పోలీస్ స్టేషన్ కు వచ్చిన తనపై అక్కడే ఉన్న గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయిలను అనే వ్యక్తులు స్టేషన్ ఆవరణలోనే దాడి చేశారని బోనకల్ గ్రామానికి చెందిన బూదాల మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయి అనే ఇద్దరు నిందుతులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారని పెర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చింతకాని పోలీసులు నిందుతులను అరెస్ట్ చేశారని వివరించారు.ఈవిషయమై ఏలాంటి ఆరోపణలకు తావు లేకుండా పూర్తి నిష్పక్షపాతంగా విచారణ కొనసాగుతుందని అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇలాంటి అనైతిక కార్యకలా పాలకు,చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షిం చబోమని,.. చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.

## డిజిటల్ సర్వే ప్రక్రియను వేగవంతం చేయండి...పుల్లయ్య.



**సత్తుపల్లి ఫిబ్రవరి14 ప్రజా జ్యోతి.:** డిజిటల్ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో జరుగుతున్న డిజిటల్ సర్వేను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం2,42,267 ఎకరాల లక్ష్యంగా నిర్దేశించారని, అందుకుగాను99,107 ఎకరాల డిజిటల్ సర్వే ప్రక్రియను పూర్తి చేసామని, మిగిలింది కూడా త్వరలో పూర్తి చేస్తామని, అధికారులకు కూడా వేగవంతం చేయాలని తెలిపారు. అంతేకాకుండా యాసంగి లో పండించే పంటకు రైతులకు ఎరువులను,ఆయా సొసైటీలలో అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి ఏడీఏ శ్రీనివాస్ రెడ్డి,ఏవో శ్రీనివాసరావు,ఏఈఓ నరేష్ రైతులు పాల్గొన్నారు.

## డీసీఎం బోల్తా ఘటన పై మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**ముదిగొండ జాతీయ రహదారి పై గ్రానైట్ లోడ్ తో వస్తున్న డీసీఎం బోల్తా పడిన ఘటన పై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రమాదంలో ఖమ్మం కార్పొరేషన్ ఒకటవ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన ఇద్దరు మృతి చెందగా విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు.

## మూఢనమ్మకాలను సమాజం నుండి తరిమేద్దాం.

**జన విజ్ఞాన సమితి అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్.**



**జూలూరుపాడు, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ):** శుక్రవారం మండల కేంద్రంలోని సాయి ఎక్సెంట్ స్కూల్లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం క్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి రాష్ట్ర జన విజ్ఞాన వేదిక బాధ్యులు కస్తూరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రావు జిల్లా శాఖ సెక్రెటరీ తిరుపాల్ హాజరయ్యారు. జన విజ్ఞాన సమితి సైన్స్ ఫలాలను ప్రజలకు అందించాలని ప్రజల కోసమే సైన్స్ జన విజ్ఞాన సమితి పనిచేస్తుందని అన్నారు .మానవాళికి సైన్స్ ఫలాలు అందిపుచ్చుకునే విధంగా మూఢనమ్మకాలను ప్రజల నుండి తీసివేసే విధంగా డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని విద్యార్థులతో పాటు యువజనలకు దేశ ప్రజలకు తెలియజేసే విధంగా దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నట్లు భారత రాజ్యాంగం లో ఆర్టికల్51ఎ నిర్దేశించిన ప్రకారం సైంటిఫిక్ టెంపర్. శాస్త్రీయ దృక్పదముప్రజల్లో పెంచడం కోసం కృషి చేస్తున్నామని అన్నారు అనంతరం జనవిజ్ఞాన పోస్టర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సాయి ఎక్సెంట్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.



# 'శంబాల'.. అర్చన అయ్యర్ ఫస్ట్ లుక్

'కృష్ణమ్మ' చిత్రంలో తన పాత్రతో అందరినీ ఆకట్టుకున్నారు అర్చన అయ్యర్ ప్రస్తుతం సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్'లో ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రంలోని ఒక్కో క్యారెక్టర్‌ను రివీల్ చేస్తూ వస్తున్నారు. ఆది సాయికుమార్, స్వాసిక పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా అర్చన అయ్యర్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. దేవీ పాత్రలో అర్చన అయ్యర్ ఇంటెన్స్ లుక్, ఎమోషన్స్‌ను పలికిస్తూ కనిపించింది. బ్యాక్ గ్రౌండ్‌లో పంట, గుడి, పక్షులు, దిష్టిబొమ్మ ఇలా అన్నీ కూడా చాలా క్యూరియాసిటీని పెంచేలా ఉన్నాయి. యుగంధర్ ముని దర్శకత్వంలో షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రామిసింగ్ హీరో ఆది సాయికుమార్ జియో సైంటిస్ట్ పాత్రను పోషిస్తున్నారు. అత్యున్నత నిర్మాణం, సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో ఈ చిత్రం ఉండబోతోంది. ప్రత్యేకమైన కథ, గ్రిప్పింగ్ కథనం, హై స్టాండర్డ్స్ వీఎఫ్ఎక్స్‌తో ఆడియెన్స్‌కు గొప్ప అనుభూతిని అందించబోతున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ(ఆర్ఎఫ్‌సి)లో జరుగుతోంది.



# క్షమాపణ చెబితే సరిపోతుందా? హీరోయిన్ అనన్య నాగళ్ల ఫైర్

టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ల ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉంది. గతేడాది పొట్టేల్, శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్, డార్లింగ్ లాంటి చిత్రాలతో ఫ్యాన్స్‌ను మెప్పించింది. వరుస సినిమాలతో అభిమానులను అలరిస్తోంది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మకు ఓ చేదు అనుభవం ఎదురైంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఇంతకీ అదేంటో తెలుసుకుందాం. ఓ ఈవెంట్‌కు వెళ్లాల్సిన అనన్య నాగళ్లకు ఎయిర్‌పోర్ట్‌లో ఊహించని అనుభవం ఎదురైంది. తన బ్యాగేజ్ ఆరు గంటల పాటు ఆలస్యం కావడంతో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. మీరు ఇంత సింపుల్‌గా సారీ చెప్తే సరిపోతుందా అంటూ విమానసంస్థ కస్టమర్ కేర్ వారితో ఫోన్‌లో మాట్లాడింది. మీరు ఆలస్యం చేయడం వల్ల దాదాపు 2 వేల మంది విద్యార్థులు నాకోసం వేచి ఉండాల్సి వచ్చిందని ఓ వీడియోను షేర్ చేసింది. అనన్య తన ట్వీట్‌లో రాస్తూ..'నేను ఈరోజు ఉదయం హైదరాబాద్ నుంచి మధురైకి ఒక ఈవెంట్ కోసం వెళ్తున్నా. నా రెండు బ్యాగేజీలను చెక్ ఇన్ చేశా. కానీ వాటిలో ఒకటి 6 గంటలు ఆలస్యమైంది. నేను కస్టమర్ కేర్‌ను సంప్రదించినప్పుడు వారు సింపుల్‌గా క్షమించండి అని చెబుతున్నారు. నా బ్యాగ్‌ను తర్వాత అందుబాటులో ఉన్న విమానంలో పంపుతారట. ఇది ఆమోదయోగ్యం కాదు. మీకో రూల్, మాకో రూల్ ఎందుకు ఉన్నాయి. ప్యాసింజర్ ఒక నిమిషం ఆలస్యం అయితే.. అనుమతించలేమని మీరు చెబుతారు. ఇప్పుడేమో 6 గంటల లగేజీ ఆలస్యం జరిగింది. దీని కారణంగా దాదాపు 2000 మంది విద్యార్థులు నా కోసం వేచి ఉండాల్సి వచ్చింది. క్షమించండి అని చెప్పడం కరెక్ట్ కాదంటూ విమానయాన సంస్థ కస్టమర్ కేర్‌కు ఇచ్చిపడేసింది డార్లింగ్ బ్యూటీ'. కాగా.. 2019లో విడుదలైన 'మల్లేశం' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ, తెలుగమ్మాయి అనన్య నాగళ్ల. ఆ తర్వాత పవన్? కల్యాణ్? చిత్రం 'వకీల్? సాబ్'?తో మరింత ఫేమస్? అయింది. ఆ తర్వాత తెలుగులో పలు సూపర్ హిట్ చిత్రాలతో అభిమానులను మెప్పించింది.

# ఎట్టకేలకు క్షమాపణలు



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ తాజా చిత్రం లైలా పై కొనసాగుతున్న వివాదానికి ఎట్టకేలకు ఎండ్ కార్డ్ పడిందని చెప్పక తప్పదు. ఈ వివాదాన్ని రేపిన కమెడియన్ 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ ఎట్టకేలకు క్షమాపణలు చెప్పాడు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఆయన ఓ వీడియో విడుదల చేశారు. తాను బేషరతుగా క్షమాపణలు చెబుతున్నానని చెప్పిన పృథ్వీ.. బాయ్ కాట్ లైలాకు స్వస్తి పలకాలని, వెల్ కమ్ లైలా అంటూ స్వాగతం పలకాలని కోరారు. సారీ చెబుతూ పృథ్వీ విడుదల చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇటీవలే లైలా సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ జరగగా.. ఆ వేదిక మీద మాట్లాడిన పృథ్వీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సినిమాలో తన పాత్ర గురించి వివరిస్తూ.. తన బామ్మర్దుల వద్ద 150 గొర్రెలు ఉంటాయని, చివరకు వాటిలో 11 మాత్రమే మిగులుతాయంటూ తనదైన హాస్యరస శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీ శ్రేణులు తమ పార్టీకి మొన్నటి ఎన్నికల్లో వచ్చిన 11 సీట్లను హేళన చేస్తూనే పృథ్వీ ఈ వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వెంటనే పృథ్వీ క్షమాపణలు చెప్పాలని, అప్పటిదాకా లైలాను బాయికాట్ చేస్తామని శపథం చేశారు. ఈ క్రమంలో సినిమా హీరో విశ్వక్ సేన్ ఆ మరునాడే ప్రెస్ మీట్ పెట్టి మరీ క్షమాపణ చెప్పారు. అయినా కూడా వైసీపీ శ్రేణులు తగ్గకపోవడంతో చాలా మంది సలహాలతో శాంతించిన పృథ్వీ.. సారీ చెబుతూ వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో తనదైన చమత్కారాన్ని రంగరించిన పృథ్వీ.. గోదావరి జిల్లాలో పుట్టిన వాడిగా వెటకారం తనకు వెన్నతో పెట్టిన విద్య అని చెప్పాడు. అయినా కూడా ఎవరి మనోభావాలు అయినా దెబ్బ తిని ఉంటే క్షమించండి అంటూ ఆయన వేడుకున్నాడు. ఇకపై ఈ వివాదాలను వదిలేద్దామని.. సినిమా వేదికల మీద రాజకీయాలు మాట్లాడనని తెలిపారు.

## శ్రీలంక చేతిలో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్న ఆసీస్..

# ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు అవమానం

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు వరల్డ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియాకు ఘోర అవమానం? జరిగింది. శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆసీస్ 0-2 తేడాతో చిత్తుగా ఓడింది. ఇవాళ (ఫిబ్రవరి 14) జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 174 పరుగుల భారీ తేడాతో పరాజయంపాలైంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు గాయాలతో సతమతమవుతున్న ఆసీస్‌ను ఈ పరాజయం మరింత కృంగదీసింది. మ్యాచ్ విషయానికొస్తే.. కొలొంబో వేదికగా జరిగిన రెండో వన్డేలో శ్రీలంక టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిస్సంక (6) వికెట్ కోల్పోయింది. అయితే నిషాన్ మధుష్క (51), కుసాల్ మెండిస్ (101) రెండో వికెట్‌కు 98 పరుగులు జోడించి లంక ఇన్నింగ్స్‌కు జీవం పోశారు. మధుష్క ఔటైన అనంతరం? కుసాల్ మెండిస్.. కెప్టెన్ అసలంక (78 నాటౌట్) సహకారంతో ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. మెండిస్, అసలంక నాలుగో వికెట్‌కు 94 పరుగులు జోడించి తమ జట్టును భారీ స్కోర్ దిశగా తీసుకెళ్లారు. ఇన్నింగ్స్ చివర్లో అసలంకతో కలిసి జనిత్ లియనాగే (32 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. ఫలితంగా శ్రీలంక నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. ఆసీస్ బౌలర్లలో డ్వార్షుయిష్, ఆరోన్ హార్డీ, సీన్ అబాట్, ఆడమ్ జంపా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి ఆదిలోనే ఓటమిని ఖరారు చేసుకుంది. తొలుత ఆసీస్‌ను అశిత ఫెర్నాండో (4-0-23-3) ఇబ్బంది



పెట్టాడు. ఆతర్వాత దునిత్ వెల్లలగే (7.2-0-35-4), వనిందు హసరంగ (7-2-23-3) ఆసీస్ భరతం పట్టారు. లంక బౌలర్ల ధాటికి ఆసీస్ 100 పరుగులు చేయడం కూడా అసాధ్యమనిపించింది. మొత్తానికి ముక్కీమూలిగి ఆసీస్ 24.2 ఓవర్లలో 107 పరుగులు చేసి ఆలౌటైంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ (29) టాప్ స్కోరర్ కాగా.. జోస్ ఇంగ్లిస్ (22), ట్రవిస్ హెడ్ (18) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. కాగా, ఆసీస్ తొలి వన్డేలోనూ ఇదే రీతిలో ఊహించని పరాజయాన్ని ఎదుర్కొంది. ఆ మ్యాచ్‌లో కూడా తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక.. కెప్టెన్ అసలంక సెంచరీ చేయడంతో అతికష్టం మీద 214 పరుగులు చేయగలిగింది. అయితే ఈ ఇంతటి లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఆసీస్ ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. మహీశ్ తీక్షణ (9.5-1-40-4), అశిత ఫెర్నాండో (5-1-23-2), వెల్లలగే (7-0-33-2), హసరంగ (6-0-47-1), అసలంక (2-0-5-1) ఆసీస్‌ను దెబ్బకొట్టారు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో అలెక్స్ క్యారీ (41) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇదిలా ఉంటే, ఆసీస్.. శ్రీలంక నుంచే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం? నేరుగా పాకిస్తాన్‌కు బయల్దేరుతుంది. ఛాంపియన్స్‌ట్రోఫీలో ఆస్ట్రేలియా ఫిబ్రవరి 22న తమ తొలి మ్యాచ్ ఆడుతుంది. లాహోర్‌లో జరిగే ఆ మ్యాచ్‌లో ఆసీస్.. ఇంగ్లండ్‌ను ఢీకొంటుంది. ఈ టోర్నీలో ఆసీస్.. ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ జట్లతో కలిసి గ్రూప్-బిలో ఉంది. గ్రూప్-ఏలో భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు పోటీపడతాయి.

2025 ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్, దుబాయ్ వేదికలుగా ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో భారత్ ఆడే మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో జరుగనున్నాయి. మిగతా మ్యాచ్‌లకు పాకిస్తాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఫిబ్రవరి 19న జరిగే టోర్నీ ఓపెనింగ్ మ్యాచ్‌లో పాకిస్తాన్, న్యూజిలాండ్ జట్లు తలపడతాయి. అనంతరం ఫిబ్రవరి 20న జరిగే మ్యాచ్‌లో భారత్, బంగ్లాదేశ్‌ను ఢీకొంటుంది. ఈ టోర్నీలో భారత్, పాకిస్తాన్ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరుగనుంది.

**ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా జట్టు..**

స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, అలెక్స్ క్యారీ, బెన్ డ్వార్షుయిష్, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్, ఆరోన్ హార్డీ, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్నస్ లబూషన్, గ్లెన్ మాక్స్‌వెల్, తన్వీర్ సంఘ, మాథ్యూ షార్ట్, ఆడమ్ జంపా. %ళి%ట్రావెలింగ్ రిజర్వ్: కూపర్ కొన్నోలీ

# చరిత్ర సృష్టించిన బాబర్ ఆజమ్.. వన్డేల్లో అత్యంత వేగంగా 6000 పరుగులు పూర్తి

పాకిస్తాన్ స్టార్ ఆటగాడు బాబర్ ఆజమ్ ఖాతాలో ఓ భారీ రికార్డు చేరింది. దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు హాషిమ్ ఆమ్లాతో కలిసి వన్డేల్లో అత్యంత వేగంగా 6000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా బాబర్ రికార్డుల్లోకెక్కాడు. వన్డేల్లో 6000 పరుగులు పూర్తి చేసేందుకు ఆమ్లా, బాబర్‌కు తలో 123 ఇన్నింగ్స్ అవసరమయ్యాయి. కరాచీ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న ట్రై సిరీస్ ఫైనల్లో బాబర్ ఈ ఘనత సాధించాడు. ఆమ్లా, బాబర్ తర్వాత టీమిండియా స్టార్, పరుగుల యంత్రం విరాట్ కోహ్లి వన్డేల్లో అత్యంత వేగంగా 6000 పరుగులు పూర్తి చేశాడు. ఈ మైలురాయిని తాకేందుకు విరాట్‌కు 136 ఇన్నింగ్స్‌లు అవసరమయ్యాయి. ట్రై సిరీస్ ఫైనల్ విషయానికొస్తే.. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేస్తుంది. పాక్ 54 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉంది. గత కొంతకాలంగా ఫామ్‌లో లేని బాబర్ ఆజమ్ (29) ఈ మ్యాచ్‌లోనూ నిరాశపరిచాడు. పాక్



ఇన్నింగ్స్‌లో ఫకర్ జమాన్ (10), సౌద్ షకీల్ (8) కూడా తక్కువ స్కోర్లకే ఔటయ్యాడు. కెప్టెన్ మొహమ్మద్ రిజ్వాన్ (0), సల్మాన్ అఘా (0) క్రీజ్‌లో ఉన్నారు. న్యూజిలాండ్ బౌలర్లలో విలియమ్ ఓరూర్కీ, మైఖేల్ బ్రేస్‌వెల్, నాథన్ స్మిత్ తలో వికెట్ పడగొట్టారు. కాగా, పాకిస్తాన్, దుబాయ్ వేదికలుగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభ కానున్న విషయం తెలిసిందే. ఈ మెగా టోర్నీకి ముందు పాకిస్తాన్ స్వదేశంలో ముక్కోణపు సిరీస్‌కు ఆతిథ్యమిచ్చింది. ఈ టోర్నీలో పాక్ సహా సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నీలో ఫైనల్ ముందు మూడు జట్లు తలో రెండు మ్యాచ్‌లు ఆడాయి. తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై న్యూజిలాండ్ 78 పరుగుల తేడాతో గెలుపొందింది. రెండో మ్యాచ్‌లో న్యూజిలాండ్ సౌతాఫ్రికాను చిత్తు చేసి ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకుంది. మూడో మ్యాచ్‌లో పాక్ 353 పరుగుల రికార్డు లక్ష్యాన్ని ఛేదించి ఫైనల్‌కు చేరింది.

## స్పోర్ట్స్

# సురేశ్ రైనా ఎంచుకున్న భారత తుదిజట్టు... వరల్డ్‌కప్ వీరులకు నో ఛాన్స్!



చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆరంభానికి సమయం ఆసన్నమైంది. పాకిస్తాన్ వేదికగా ఫిబ్రవరి 19న ఈ వన్డే మెగా టోర్నీకి తెరలేవనుంది. ఈ క్రమంలో ఇప్పటికే ఇందులో పాల్గొనే ఎనిమిది జట్ల వివరాలు వెల్లడయ్యాయి. ఇక భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సైతం ఈ ఐసీసీ టోర్నీకి తొలుత ప్రకటించిన జట్టులో రెండు మార్పులతో టీమ్‌ను ఖరారు చేసింది. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌ను ఈ జట్టు నుంచి తప్పించిన బీసీసీఐ అతడి స్థానంలో ఐదో స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తిని జట్టులో చేర్చింది. అదే విధంగా.. స్టార్ బౌలర్, పేస్ దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రా ఇంకా వెన్నునొప్పి నుంచి కోలుకోకపోవడంతో అతడి స్థానంలో యువ పేసర్ హర్షిత్ రాణాను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా చాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత తుది జట్టుపై తన అభిప్రాయాలు పంచుకున్నాడు. తన ప్లేయింగ్ ఎలెవన్ ఇదేనని ప్రకటించిన ఈ మాజీ బ్యాటర్.. అనూహ్యంగా వన్డే వరల్డ్‌కప్-2023 హీరోలను మాత్రం పక్కనపెట్టాడు.

**అద్భుత ప్రదర్శన**

స్వదేశంలో 2023లో జరిగిన వన్డే ప్రపంచకప్ టోర్నమెంట్లో ఆలస్యంగా అడుగుపెట్టినా అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు మహ్మద్ షమీ. మెగా ఈవెంట్లో ఏకంగా 24 వికెట్లు తీసి.. అత్యధిక వికెట్ల వీరుడిగా నిలిచాడు. అనంతరం చీలమండ గాయానికి శస్త్ర చికిత్స చేయించుకున్న షమీ.. దాదాపు పద్నాలుగు నెలల తర్వాత పునరాగమనం చేశాడు. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో ఇటీవల ముగిసిన టీ20, వన్డే సిరీస్‌లలో షమీ ఆడాడు. అయితే, ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లలో ఈ బెంగాల్ పేసర్ స్థాయికి తగ్గట్లు రాణించలేదు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రెండు మ్యాచ్‌లు ఆడి కేవలం రెండే వికెట్లు తీశాడు. మరోవైపు.. వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ కూడా ఇంగ్లండ్‌తో వన్డేల్లో ఆకట్టుకోలేకపోయాడు. అయితే, అతడిని బ్యాటింగ్ ఆర్డర్‌లో డిమోట్ చేయడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. సాధారణంగా ఐదో స్థానంలో వచ్చే ఈ కర్ణాటక బ్యాటర్‌ను మేనేజ్‌మెంట్ ఆరో స్థానంలో పంపింది. ఈ క్రమంలో ఇంగ్లండ్‌తో తొలి రెండు వన్డేల్లో రాహుల్(2, 10) విఫలమయ్యాడు.

**రాహుల్ ధనాధన్ ఇన్నింగ్స్**

అయితే, మూడో వన్డే సందర్భంగా తన రెగ్యులర్ ప్లేస్‌లో బ్యాటింగ్ చేసిన కేఎల్ రాహుల్ ధనాధన్ ఇన్నింగ్స్(29 బంతుల్లో 40) ఆడాడు. ఇక అంతకుముందు వన్డే వరల్డ్‌కప్‌లోనూ రాహుల్ రాణించాడు. అయినప్పటికీ షమీతో పాటు కేఎల్ రాహుల్‌కు కూడా సురేశ్ రైనా తన చాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటివ్వకపోవడం గమనార్హం. ఇక షమీని కాదని యువ పేసర్ హర్షిత్ రాణా వైపు మొగ్గు చూపిన సురేశ్ రైనా.. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ స్థానంలో రిషభ్ పంత్‌ను ఎంచుకున్నాడు. కాగా ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో యాజమాన్యం రిషభ్ పంత్‌ను పూర్తిగా పక్కనపెట్టడం గమనార్హం.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967